# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

గురువారం 17, ఆగష్టు, 2023 16 పేజీలు


## కొండాయి వరదల్లో మరణించిన వారికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా



16లో.. మంత్రి సత్యవతి రాథోడ్


## పాఠశాలల దత్తతకు
# దాతలు ముందుకు రావాలి



జిల్లా కలెక్టర్ శశాంక 16లో..

కురవి, ప్రభాతవార్త: ఆర్థికంగా పురోగతి చెందిన వా... విద్యను బలోపేతం చేసేందుకు పాఠశాలలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. బుధవారం మండలంలోని మొద్దులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# పల్లా vs ముత్తిరెడ్డి



2 లో..

ఎమ్మెల్యే సీటు కోసం క్యాంప్ రాజకీయాలు..

హైదరాబాద్‌కు చేరిన రాజకీయం..

ప్రగతిభవన్‌కు కూతవేటూ దూరంలోనే బీఆర్ఎస్ నేతల భేటీ..

ప్రభాతవార్త, జనగామ ప్రతినిధి: శాసనసభ ఎన్నికలు సమీస్తున్న నేపద్యంలో తెలంగాణాలో ఇప్పటికే రాజకీయ హడావిడితోపాటు అసమ్మతి నేతలతో క్యాంప్ రాజకీయాలు కూడా మెదలైనాయి. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే క్యాంప్ రాజకీయాలకు జనగామ నియోజకవర్గంలోని నేతల్లో జగడాలు తెరలేపాయి.

## అసువులు బాసిన
# వలస జీవులు

### రోడ్డు ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన సిపి రంగనాథ్



2 లో..



ఐనవోలు(వర్ధన్నపేట)ప్రభాతవార్త : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక పోలీసులు తెలిపిన కథనం ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ కుటుంబం తమ అక్క కుటుంబం గత 20సంవత్సరాలుగా వరంగల్ నగరంలోని లేబర్ కాలనీలో నివాసం ఉంటూ జీవనోపాధి కొనసాగిస్తూ ఉండే వారు. జీవన వృత్తిలో భాగంగా బుధవారం ఉదయం వరంగల్ బస్టాండ్ సమీపంలో బట్టు శ్రీనివాస్‌కు చెందిన ఆటోలో

## గాంధీజీ చూపిన బాటలో నడవాలి



16లో..

ప్రభాతవార్త- హన్మకొండ: గాంధీజీ చూపిన బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. మంగళవారం నాడు కలెక్టర్ గాంధీ చిత్రాన్ని ప్రదర్శిస్తున్న ఆసియన్ మాల్ స్క్రీన్-01లో విద్యార్థులతో కలిసి గాంధీ చిత్రాన్ని కొద్ది సేపు తిలకించారు.

# అసువులు బాసిన వలస జీవులు

(మొదటి పేజీ తరువాయి..)

సురేష్ కురేరి కుమారులైన అమిత్‌కురేరి,అక్క కుమారులైన జాబోదు కురేరి,రూప్‌చందు,మేరీలు కలిసి మహబూబాద్ జిల్లా తొ ర్రూర్‌కి వెళ్లడానికి ఆటోలో బయలు దేరారు.అదే క్రమంలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ బస్టాండ్ సమీపంలో విజయవాడ నుండి వరంగల్‌కు వెళ్తున్న రాజస్తాన్‌కి చెందిన లారీ అతివేగంగా అజా గ్రత్తగా ఆటోను ఎదురుగా ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సురేష్(43)నితీష్(11)భగవత్ కురేరి(22)లతో పాటు ఆటో డ్రైవర్ బట్టు శ్రీనివాస్(42)లు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ సమాచారం తెలుసుకున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాపాలైన వారిని 108 సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆసుప త్రికి తరలించారు.చికిత్స పొందు తూ ఎంజీఎంలో నితీష్ మృతి చెందినట్లు అమిత్‌కుమార్ ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్తానిక సిఐ శ్రీనివాస్ తెలిపారు.అదే విధంగా మృతి చెందిన కుట ుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.ప్రమాద బాధిలంతా తేనె విక్రయించే కూలీలుగా ప్రాథమిక విచారణలో తేల్చారు.రాజస్దాన్‌కు చెందిన డ్రైవర్ నిద్ర మత్తులోలో లారీని నడపడమే ప్రమాదానికి కారణమని పోలీసులు నిర్ధారణకు వచ్చారు.సంఘటన స్దలాన్ని సిపి రంగనాథ్ పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను స్తానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు.మృతి చెందిన వారి వివరాలను సేకరించి మృత దేహాలను మృతుల కుటుంబ సభ్యులకు అందే విధంగా చూడాలని పోలీసులకు సిపి సూచించారు.





# పల్లా వర్సెస్ ముత్తిరెడ్డి..

(మొదటి పేజీ తరువాయి..)

తాజాగా జనగామ ఎమ్మెల్యే టికెట్ లోల్లి హైదరాబాద్‌కు చెరింది.చాలా రోజులుగా భూవివాదాల్లో అనేక అరోపణలు ఎదుర్కోంటున్న జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై స్థానిక నేతలు అసమ్మతితో ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి.ఈనేపథ్యంలోనే నియోకవర్గానికి చెందిన కొంతమంది నేతలు ఎమ్మెల్యేకు తెలియకుండా బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ప్రగతి భవన్‌కు కూతవేటు దూరంలో ఉన్న బేగంపేటలోని టూరిజంప్లాజాలో అసమ్మతి నేతలు సమావేశం కావడం చర్చనియాంశమైంది.జనగామ నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్యనేతలతో పాటు సుమారు 20మంది ఈ క్యాంప్‌లో పాల్గొన్నట్లు తెలుస్తుంది.ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హుటాహుటిన మీడియాతో టూరిజంప్లాజాకు వెళ్ళగా అక్కడ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వెంటే తిరిగిన నేతలు కనిపించడంతో ఎమ్మెల్యే ఒకింత షాక్‌కుగురై వెంటనే ఆనేతలతో మాట్లాడుతూ ఇలా వచ్చారేంటని, ఎవరినైనా కలిసేందుకు వచ్చారా అంటూ పలకరించారు.తాము మంత్రి హరిష్‌రావును కలిసేందుకు వచ్చామని నియోజకవర్గానికి చెందిన సమస్యలపై మాట్లాడి వినతిపత్రాన్ని సమర్పించన్నుమంటూ ఎమ్మెల్యేతో చెప్పుకొచ్చారు.అయితే నాతో రండి మంత్రి దగ్గరకు నేను తీసుకెళ్తానంటూ ఎమ్మెల్యే చోరువతీసుకోగా నేతలు ఎమ్మెల్యే ఆహ్వానాన్ని తిరస్కరించడం గమనార్హం.ఎమ్యెల్యేకు తెలియకుండా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారిని హైదరాబాద్‌కు పిలిపించారంటూ పలువురు చెప్తున్నారు. మరికొందరేమో మంత్రిని కలిసేందుకు వచ్చామని చెప్పడం గమనార్హం.ఈక్యాంప్‌లో జనగామ నియోజకవర్గ స్థాయి నేతలతో పాటు జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లతో పాటు జనగామకు చెందిన ఒక ప్రభుత్వవైద్యుడు కూడా ఉన్నారు.గతకొంత కాలంగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి స్థానిక నేతలకు మద్య అనేక విబేదాలు వచ్చినట్లు తెలుస్తుంది.ఈనేపథ్యంలోనే వచ్చే ఎన్నికల్లో ముత్తిరెడ్డికి టికెట్ ఇవ్వోద్దని మరేవ్వరికి ఇచ్చిన తమకు సమ్మతమేనంటూ చెప్పుకోస్తున్నారు.ఈదే సమయంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ ఎమ్మెల్యే టికెట్ అశిస్తున్నట్లు,ఈమేరకు ప్రయాత్నలు కూడా చేస్తున్నట్లు తెలుస్తుంది.ముత్తిరెడ్డిపై ఉన్న అసమ్మతిని సీఎం దృష్టికి తిసుకోచ్చేందుకె ఈక్యాంప్ ఏర్పాట్లు చేసినట్ట సమాచారం.ఇదిలా ఉండగా సీఎం కేసీఆర్‌కు తెలిసే పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్యాంప్ ఎర్పాటూ చేశారా లేదా ఎవరికి తెలియకుండానే గ్రూపు రాజకీయాలు చేస్తున్నారా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కూడా తన వెనుకా కుట్రలు జరుగుతున్నాయని దానికి హైదరాబాద్‌లోని ఈక్యాంపే సాక్ష్యమన్నారు.ఎవరు ఎన్నికుట్రలు చేసిన తనగురించి సీఎంకు పూర్తిగా తెలుసని,ఇప్పటికే చాలా సదంర్భాలలో సిట్టింగులకే టికెట్ వస్తుందని సీఎం చెప్పినట్లు ముత్తిరెడ్డి గుర్తు చేశారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన హైడ్రామ సీఎం కేసీఆర్ దృష్టికి వెళ్ళిందో లేదో తెలియాల్సి ఉంది.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి

-నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు విన్నవించిన ఎమ్మెల్యే



భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య భద్రాచలం నియోజకవర్గం సమస్యలపై భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాని మర్యాదపూర్వకంగా బుధవారం కలిసారు. భద్రాచలం నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గోదావరి నది వరదల వలన భద్రాచల ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గోదావరి వరద నీరు భద్రాచలం పట్టణంలోని ప్రవేశించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, నూతన మోటార్లు ఏర్పాటు చేయాలని, అంతర్గత రహదారులకు డ్రైనేజీలకు, మౌలిక వస్తువులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే అందించాలని కోరారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల కొరత తీవ్రంగా వేధిస్తుందని, వెంటనే డాక్టర్లను నియమించి నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం ఆసుపత్రిలో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. చర్ల మండలం బత్తినపల్లి గ్రామంలో మంజూరైన 98 మంది అసైన్మెంట్ పట్టాదారు పాసు పుస్తకాలను వెంటనే లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దుమ్ముగూడెం మండలం ముల్కనాపల్లి గ్రామం గిరిజనులకు వారు సాగులో ఉన్న ప్రభుత్వ భూమికి పట్టాదారు పాస్తుపుస్తకాలు మంజూరు చేయవలసిందిగా కోరారు. భద్రాచలం పట్టణం ఏస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణమును త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా జిల్లా కలెక్టర్‌ని కోరారు. భద్రాచలం గ్రామపంచాయతీ విభజన చట్టం గురించి కూలంం కుశంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ వీటన్నిటిపై వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, సరెళ్ల వెంకటేష్, రవి, బాబాజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ బాలసాని

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని కొత్త మార్కెట్ నందు గల గ్రౌండ్ స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కొరకు స్థలాన్ని మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, ప్రభుత్వాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం అవసరమే, కానీ అభివృద్ధి విద్యకు, విద్యార్థులకు ఆటంకం కాకూడదనేది ఆకాంక్ష అని, మార్కెట్‌లోని పాత చికెన్ షాపులను తీసివేసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో నిర్మాణం చేయాలని అధికారులు ఉన్నట్లు తెలుస్తుందని అన్నారు. మార్కెటు నిర్మాణ స్థలం ప్రక్కనే సుమారు 50 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాల నడుస్తుందని, చికెన్ మార్కెట్ అక్కడ నిర్మించడం వలన విద్యార్థులు మాంసం దుకాణాల ద్వారా వచ్చే దుర్వాసన భరించలేక ఎలా చదువుకుంటారనేదే ప్రశ్నగా మారిందని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో మాంసం దుకాణాలు తప్పించి, కూరగాయాలు, పండ్లు ఇతర దుకాణాలను ఏర్పాటు చేసుకునేందకు ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదని, అలా కాదని చికెన్, మటన్, ఫిష్, మార్కెట్ కూడా అక్కడే ఏర్పాటు చేస్తే మరోసారి బంగపాటు తప్పదన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మంజూరైన 57 చెక్కులకు గాను మొత్తం రూ.34,88,100 విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్సీ తాతామధుసూదన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా సహకారం అందిస్తూ వేలాది కోట్ల రూపాయలు చెక్కుల రూపాన సహాయం అందుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఆశీర్వదించి రానున్న రోజుల్లో అండగా నిలబడాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షుడు నల్లమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, మండే వీర హనుమంతురావు, రఘునాధపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, ఖమ్మం నగర కార్పొరేటర్ తోట రామారావు, డిసిసిబి డైరెక్టర్ చావా వేణు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



# నల్లబెల్లం ముఠా అరెస్ట్

-చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను అభినందించిన

-జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్

**మహబూబాబాద్, ఆగస్టు16, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలో నల్లబెల్లం తరలి స్తున్న ముఠాను జిల్లాలోని వివిధ ప్రాంతాలలో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 157క్వింటాల నల్లబెల్లం, 3.50కింటాల పటిక, 25లీటర్ల గుడుంబా స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు. బుధవారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ఎస్పి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాకు చెందిన చల్ల ఉపేందర్, చల్ల నాగరాజులు ముఠాగా ఏర్పడి నల్లబెల్లం వ్యాపారం చెయ్యాలని నిర్ణయించుకొని గత కొన్ని రోజుల నుండి లారీల్లో బెల్లంలోడు తీసుకొచ్చి మహబూబాబాద్ జిల్లా పరిసర ప్రాంతాలలో విక్రయించి అధిక మొత్తంలో సొమ్ముచేసుకుంటున్నారు. ఇదే క్రమంలో ఇద్దరు కలసి చిత్తూరు వెళ్లి అక్కడ 240బస్తాల నల్లబెల్లాన్ని కొనుగోలు చేసి లారీలో లోడ్‌చేసుకొని వస్తుండగా కురవి పోలీస్‌స్టేషన్ పరిధిలో విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్, కురవి ఎస్సై సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా తెల్లవారుజామున 5గంటల సమయంలో ఎపి35డబ్ల్యూ6339 నెంబరు గల లారీ రావడంతో పోలీస్‌వారు లారీని ఆపే ప్రయత్నం చేయగా వారిని చూసి లారి నుండి దిగి ఇద్దరు వ్యక్తులు పారిపోతుండగా అందులో ఒకరిని పట్టుకోవడం జరిగిందన్నారు. కాగా ఇదే సమయంలో మహబూబాబాద్ రూరల్ పరిధిలోని అయోధ్య స్టేజి సమీపంలో రూరల్ ఎస్సై తనిఖీలు నిర్వహిస్తుండగా 7క్వింటాళ్ల నల్లబెల్లం, 20కేజీల పటికను స్వాదీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కేసముద్రం ఎస్సై తన సిబ్బందితో బెరువాడ క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా టిఎస్12యుడి9180నెంబరు గల డిసియంలో 30క్వింటాళ్ల నల్లబెల్లం, 1క్వింటా పడిక, 10లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకొని ముగ్గురుపై కేసునమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయినవారిలో ఖమ్మం జిల్లా మంగళగూడెంకు చెందిన చల్ల నాగరాజు, కాకినాడ జిల్లా జగంపేట గ్రామానికి చెందిన చందక వీర వెంకటరమణ, మహబూబాబాద్ జిల్లా భజనతండాకు చెందిన గుగులోతు నెహ్రూలను అరెస్ట్ చేసినట్లు



తెలిపారు. కాగా చల్లా ఉపేందర్, బోడ సాగర్, చుక్క సురేష్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ.. జిల్లాలో అక్రమ వ్యాపారాలకు తావులేదని అలాంటివారిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో ఎంతటి పెద్దవారి పాత్ర ఉన్నా వారిని గుర్తించి వారిపై పిడియాక్ట్ కూడా అమలు చేస్తామని హెచ్చరించారు. భారీ మొత్తంలో అక్రమ రవాణా చేస్తున్న నేరస్థులను పట్టుకోవడంలో మహబూబాబాద్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఈ.శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు నరేష్, మురళీధర్‌రాజ్, కురవి ఎస్సై గోపి, మహబూబాబాద్ రూరల్ ఎస్సై రాంచరణ్, కేసముద్రం ఎస్సై తిరుపతి, కానిస్టేబుల్స్ కోటేశ్వర్‌రావు, రామకృష్ణ, వీరస్వామిలను అభినందించి రివార్డులు అందజేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి టి.సత్యనారాయణ, సిఐ రమేష్, ఎస్సైలు, ఎఎస్సైలు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### తాడిచెట్టుపై నుండి పడి గీతకార్మికుడికి గాయాలు

**ఖానాపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ధర్మరావుపేట శివారు బాలుతండాలో బుదవారం చోటుచేసుకుంది. స్థాని కులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన కదిరె వెంకన్న రోజు మాదిరిగానే ఈ రోజు కూడా తాడిచెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడటంతో గమనించిన స్థానికులు వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గీత కార్మికునికి కాలు చేయి విరిగినట్లు బంధువులు తెలిపారు. కుల వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న వెంకన్నను ప్రభుత్వమే ఆదుకోవాలని బంధువులు డిమాండ్ చేశారు.

### పోచమ్మ ఆలయానికి రంగులు వేయించిన దాత



**చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో పోచమ్మ ఆలయానికి గ్రామానికి చెందిన పలువురు దాతలు రంగులు వేయించారు. పోచమ్మబోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఉన్నటువంటి గుడిని సుందరంగా తీర్చిదిద్దేందుకు గ్రామానికి చెందిన చిప్ప ఈశ్వర్ ముందుకు వచ్చారు. దీంతో ఆలయం అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంది భక్తుల సౌకర్యార్థం స్థానికులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచోజు వెంకన్న, పాపబోయిన బిక్షపతి, పాపబోయిన వెంకటేశ్వర్లు, పాపబోయిన రమేష్, తిప్ప లక్ష్మణ్, గంధం బుచ్చిరాములు, పానుగంటి కొమురయ్య, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ సేవా అవార్డ్ అందజేత



**నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అజాం జాహి ఓ సిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఉత్తమ సేవా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపిఎస్‌చే ఉత్తమ సేవా అవార్డును ఏయస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఏర్రబో యిన రాజశేఖర్ అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్య క్రమాలు చేపడుతున్నందుకు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ కొరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నందున ఈ అవార్డ్‌ను ఎంపిక చేసినట్లు ఏఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఏర్రబోయిన రాజశేఖర్ తెలిపారు. సేవలను గుర్తించి ఎంపికకు సిఫార్సు చేసిన వరంగల్ డీఆర్‌డీవో పిడి సంపత్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.

### విద్యుత్ మోటార్ చోరీ



**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఉప్పేడువీరాపురం పంచాయతీలోని టేకులబోరు వద్ద ఉన్న పల్లెప్రకృతివనంలోని విద్యుత్‌మోటార్‌ని, దానికి ఉన్న విద్యుత్‌వైరుతో సహా గుర్తుతెలియని దుండ గులు రెండు రోజుల క్రితం చోరి చేశారు. దీని సహాయంతోనే పల్లెప్రకృతి వనంలోని మొక్కలకి గాని, నర్సరీలోని పెంచే మొక్కలకి నీరు అందించే వారు మోటర్ చోరీకి గురి అవడంతో మొక్కలకు నీరు అందడం లేదని వెంటనే మోటర్‌ని ఏర్పాటు చేసి మొక్కలకి నీరు అందేలా చూడలని స్థానికులు కోరుతున్నారు. ఇదే విషయంపై వార్త ప్రతినిధి పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా మోటర్ చోరికి గురి అయింది నిజమే అని గృహలక్ష్మి ధరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో ఉండడంతో ఇంకా పోలీస్‌స్టేషన్ లో పిర్యాదు చేయలేదని మోటర్ చోరి విష యంపై పిర్యాదు చేస్తాం అని తెలిపారు.

### పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు16, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తిప్పాపురం గ్రామానికి చెందిన మిడియం నానాజీ(32) అనే వ్యక్తి పురుగుల మందు సేవించి మృతి చెందిన ఘటన భుధవారం నాడు చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నానాజీ అనే వ్యక్తి కొంతకాలంగా మద్యంకి బానిసై భుదవారం నాడు ఉదయం మద్యం సేవించి మత్తులో గుర్తుతెలియని పురుగుల మందు సేవించడంతో అస్వస్థత గురికావడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వవైద్యశాలకి తరలిస్తున్న సమయంలో మార్గం మద్యలో మరణించాడు అని మృతునికి బార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు అని కుటుంబసభ్యుల పిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**పర్వతగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని మోత్యతండాలో బుదవారం ఉదయం చోటు చేసుకుంది. మృతుని తండ్రి భూక్య దేశ్య తెలిపిన వివరాల పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం తన కొడుకు భూక్య ఈర్య(35) అయిన తన పెద్దకొడుకు గత నాలుగు సంవత్సరాల నుండి కిడ్నీ సమస్య వ్యాధితో శ్వాసకోశ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండేవాడు. వీటికి గాను గత నాలుగు సంవత్సరాల నుండి మందులు వాడుతున్నాడు. ఇదే క్రమంలో ఒక నెల రోజుల క్రితం మొత్యతండాలోని తన పొలముకు గడ్డి ముందును పిచికారి చేశాడు. ఆ తర్వాత అట్టి గట్టి మందు ప్రభావం వలన కానీ, శ్వాసకోశ సంబంధిత వ్యాధితో గాని శ్వాస తీసుకోవడంలో సమస్య ఎదురుకావడంతో హన్మకొండలోని లాస్య హాస్పిటల్‌కు తీసుకోవడం ప్రాబ్లం అవటంతో హన్మకొండలోనే లాస్య హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ నుండి మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తీసుకెళ్లి అక్కడ చికిత్స చేపిస్తుండగా, ఈ రోజు 6గంటలకు చికిత్స పొందుతూ మృతిచెందాడు.

# పలు గ్రామాల్లో పోచమ్మతల్లి బోనాలు

**చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో బుధ వారం పోచమ్మతల్లి బోనాలు నిర్వహిం చారు. అక్కల్‌చెడ, పాతముగ్దుంపురం, చెన్నారావు పేట, ఎల్లాయిగూడెంతో పాటు మరికొన్ని గ్రామాల్లో పోచమ్మ ఆలయాల



వద్ద భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేశారు. సాయంత్రం వేళ మహిళలు బోనాలతో ఆలయాల వద్దకు తరలివెళ్లారు. పాడిపంటలతో కుటుంబ సభ్యులు చల్లంగా ఉండాలని తల్లిని వేడుకున్నారు. అలాగే తల్లికి దూప, దీప నేవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

### -కమీషనర్‌కు బిజెపి నేతల వినతి

**పరకాల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని మున్సిపల్ కమీషనర్ కు బిజెపి నేతల వినతి పత్రం అందజేశారు. బుధవారం పరకాల పట్టణ 4వ వార్డు పరిధిలోని పాత పోస్టుమార్టం, కొప్పుల రోడ్డు, పాత సిఎంఎస్ గోడౌన్ క్రాస్ వద్ద గల కల్వర్టు, కాలువను బిజెపి నాయకులు పరిశీలించి కమిషనర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత సిఎంఎస్ గోడౌన్ క్రాస్ నుండి నాగులకుంట కట్ట మీదుగా భూపాల్ పల్లి రోడ్డుకు వెళ్లే కాలువ నిర్మాణం లేకపోవడం వల్ల పై నుండి వచ్చే వరద నీరు, మురుగు నీరు, ప్రగతి నగర్ కాలనీ, రాజీపేట కాలనీ(ఫైర్‌స్టేషన్ వెనకాల) ఇండ్లలోకి చేరి ప్రజలు నరకం అనుభవిస్తున్నారన్నారు. కాల్వ నిర్మాణం వెంటనే చేపట్టాలని పాత పోస్టుమార్టం నుండి కొప్పుల రోడ్డు నిర్మాణం లేకపోవడం వల్ల ఆ రోడ్డు గుండా వెళ్లే ప్రజలు, నానా ఇబ్బందులకు గురవుతున్నారనీ తెలిపారు. అంతేగాక ఆ రోడ్డులోనే ఆర్యవైశ్య స్మశాన వాటిక, ముదిరాజ్, ఉప్పరి, నాయి బ్రాహ్మణులకు సంబంధించిన స్మశాన వాటికలు కూడా ఉండడం వల్ల, అటు వెళ్లాల్సిన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారనీ, రోడ్డును నిర్మాణం వెంటనే చేపట్టాలని కమిషనర్‌ని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దేవనూరి మేఘనాథ్, బిజెపి



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు నాగేల్లి రంజిత్, బిజెపి నాయకులు ఆకుతోట రాకేష్, దేవునూరి సాయి సాగర్, ముసినిపెల్లి వరప్రసాద్, మింటు తదితరులు పాల్గొన్నారు.

# సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యూకేషన్ కార్యకలాపాలు పకడ్బంధీగా చేపట్టాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టీసిపేషన్ (ఎస్‌విఈఈపి) ప్రోగ్రామ్ కింద కార్యకలాపాలు పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాబోయే ఎన్నికల సందర్భంగా సంబంధిత ఈఆర్‌ఓ, ఎఈఆర్‌ఓస్, స్వీప్ ప్రోగ్రాంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఓటర్ ఎన్‌రోల్‌మెంట్‌పై అవగాహన కల్పించాలని అదేవిధంగా ఓటు వేయడానికి మోటివేట్ చేయాలని, ఈవిఎంలపై ఎతికల్ ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాలు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. 02 ఎస్‌ఎస్‌ఆర్, 21 నుండి స్టార్ట్ అవుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యాసంస్థలతో ప్రత్యేక



ఎలక్ట్రోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యతపై విస్త్రత ప్రచారం కల్పించాలని 01/10/2023 నాటికి యువత ఎవరైతే 18 సంవత్సరాలు నిండి ఉన్నారో వారికి ఓటు హక్కు కల్పించే విధంగా కాలేజి వారిగా లిస్టు ప్రిపేర్ చేసుకొని వారు చదువుకునే కాలేజిలోనే ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్పత్తి తక్కువ కాకుండా శ్రద్ధ వహించి నూతన మహిళా ఓటర్లు నమోదు విస్త్రంగా జరిగేలా చూడాలని అన్నారు. ట్రాన్స్ జెండర్ వాటర్స్ పా దృష్టి పెట్టాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్క ఓటరును ఎన్‌రోల్మెంట్ చేయాలన్నారు. ప్రజల్లోకి ఎన్నికల కమీషన్ సందేశం విస్త్రతంగా వెళ్లే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలనిఇ అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వినూత్న ఆలోచనలతో ఓటరు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. 5కె రన్ పకడ్బంధీగా నిర్వహించాలని, ఇందులో పాల్గొనేందుకు సమీప గ్రామాల నుంచి యువత వచ్చే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారుఆగస్టు 21న విడుదల చేస్తామని, సెప్టెంబర్ 19 లోపు అభ్యంతరాలు నూతన ఓటర్లు నమోదు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, కోరుట్ల ఆర్డీవో ఎస్ రాజేశ్వర్, నోడల్ ఆఫీసర్ లక్ష్మినారాయణ, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సంబంధిత అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం

### -సర్పంచ్ కుటుంబానికి డా.మదన్‌కుమార్‌ద భరోసా

**చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామ సర్పంచ్ ఉప్పరి లక్ష్మి కుటుంబాన్ని బహుజన ఐక్యవేదిక నియోజకవర్గ కన్వీనర్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, యూనివర్సిటి పాలకమండలి సభ్యులు డా. గుండాల మధన్‌కుమార్ అన్నారు. సర్పంచ్ లక్ష్మి భర్త గ్రామీణ వైద్యుడు అయినటువంటి ఉప్పరి వెంకన్న ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే ఈ మేకు విషయం తెలుసుకున్న మదన్‌కుమార్ బుధవారం గ్రామానికి చేరుకొని వెంకన్న మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకన్న మృతిచెందడం ఎంతో విచారకరమని ఇలాంటి సమయంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆయన సర్పంచ్‌కు బరోసా కల్పించారు. గ్రామీణ ప్రాంతంలో వెంకన్న చేసిన వైద్య సేవలు ఎప్పటికి మరిచిపోలేమన్నారు. ఇందుకు తమ వంతు సహాయంగా వారి కుటుంబానికి ఆయన



రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు డ్యాగల శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు హంస విజయరామరావు, ఐక్యవేదిక నియ్జోకవర్గ కో కన్వీనర్ ఒంటరి రాములు, వెంకన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఖాదర్‌పేటలో గడప గడపకు కాంగ్రెస్

**చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో బుదవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యవంతం చేయసాగారు. వాడ వాడన తిరుగుతూ రాభోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచాక చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చక బిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి



ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తుందన్నారు. బందుల పేరుతో ప్రకటించిన పథకాలు ఎన్నికల్లో లబ్ధికోసమే అన్నారు. 9 సంవత్సరాలలో చేయని పనులు ఇప్పుడు ఎలా అవుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే లక్ష రూపాయల రుణమాఫిని అమలు చేస్తున్నారన్నారు. రైతుల సంక్షేమం కోసం రూ. 2లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. ఇవేకాక మరెన్నో పథకాలు అమలు చేస్తున్నందున ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు శ్రావణ్‌కుమార్, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్, పూస వెంకట్‌రెడ్డి, పూస సుదర్శన్, పెండ్లి రాజేందర్, కందిక ప్రవీణ్‌కుమార్, మంద విజయ్, మైదం రాకేష్, సూరయ్య, పెంతల రాజు, తదితరులు పాల్గొన్నారు.




# రుణాల మంజూరిలో అవకతవకలపై అధికారుల విచారణ

**చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

ఎస్టీ కార్పొరేషన్ రుణాల మంజూరులో జరిగిన అవకతవకలపై అధికారులు బుదవారం విచారణ చేపట్టారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో గిరిజనులకు స్వయం ఉపాధి కల్పించేందుకు తమకు ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణ మంజూరికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే మండలంలోని జల్లి గ్రామానికి నాలుగు యూనిట్లు మంజూరి కాగా అందుకు సంబందించిన గ్రామ పంచాయతీ తీర్మాణం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి మండల పరిషత్ కార్యాలయానికి పంపించారు. నలుగురికి బదులు 16 మందికి రుణాలు మంజూరి కావడం పట్ల గ్రామ సర్పంచ్ ఆశ్చర్యపోయారు. దీనిపై విచారణ చేపట్టాలంటూ సర్పంచ్ స్థానిక మండల పరిషత్ అధికారులను సంప్రదించగా తమ పరిధిలో ఏమి లేదంటూ వారు చెప్పడంతో సర్పంచ్ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి ప్రేమకళ, సహాయకుడు విజయ్‌లు, కార్యాలయానికి చేరుకున్నారు. ఇందుకు తొలుత ప్రతిపాదించిన తీర్మాణాలు వాటికి సంబందించిన రికార్డులను వారు పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయానికి పంపించింది ఒక లాగా గ్రామ పంచాయతీకి మరొకలాగా ఉందంటూ వారు అనుమానాలు వ్యక్తం చేసి అట్టి అంశాలను నమోదు చేసుకున్నారు. స్థానిక ఎంపిడివో భారతితో మాట్లాడి సంబందిత వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందిస్తామని విచారణ పూర్తయ్యాక దీనిపై కలెక్టర్ ఫిర్యాదు తీసుకోవడం జరిగిందన్నారు.

# ఐకమత్యంగా ఉంటేనే రాజకీయంగా ఎదుగుతాం

### - మన హక్కులు సాధించుకోవాలంటే చట్టసభలోకి వెళ్ళాలి

### - కొలిపాక శ్రీనివాస్

**ఓదెల, ప్రభాత వార్త:**

ఐకమత్యంగా ఉంటేనే రాజకీయంగా ఎదుగుతామని పెద్దపల్లి 18వ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. ఓదెల మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ మండల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొలిపాక నర్సయ్య వారి కుమారులు పెద్దపల్లి 18 వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, సంపత్, చిరంజీవి, జిల్లా డైరెక్టర్లు పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో పోత్కపల్లి నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఓదెల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మారుతి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముదిరాజ్ సంఘం నాయకులు వారికి స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముదిరాజ్ సంఘ జిల్లా చైర్మన్ మాట్లాడుతూ... ముదిరాజ్ సంఘాలను సమాయత్తం చేయడం కోసం సాయ శక్తులకు కృషి చేస్తానని, ముదిరాజుల అభివృద్ధి కోసం తోడ్పడతామని తప్పకుండా ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా మా దృష్టికి తీసుకురావాలని, వారికి వెన్నంటి ఉండి ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. తెలంగాణ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమకారుడు యువ నాయకుడు పెద్దపల్లి 18వ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉంటుందని, దీని ప్రకారం అసెంబ్లీలో కనీసం 40 సీట్లు అన్న మనవాళ్ళు ఉండాలని అందుకోసమే ముదిరాజులంతా ఏకతాటిపై వచ్చి మన ముదిరాజ్ కుల అభివృద్ధి తోడ్పడుతూ రాజకీయంగా ఎదగాలని అన్నారు. అదే విధంగా మొట్టమొదటిసారిగా పెద్దపల్లి నియోజకవర్గంలో ముదిరాజులం అందరం ఏకతాటిపై వస్తే ఎమ్మెల్యే సీటు మనదేనని అన్నారు. అదే విధంగా ముదిరాజు సోదరులకు ప్రతి గ్రామంలో మెజార్టీ కుటుంబాలు మనవేనని, వార్డు మెంబర్ కానుంచి మొదలుకొని జడ్‌పిటిసి వరకు మన అభ్యర్థులనే గెలపించుకునే ప్రయత్నం చేయాలని అదే విధంగా రాజకీయంగా మనల్ని అణగదొక్కేయాలని కొన్ని శక్తులు చూస్తున్నాయనని మనం వార్డు మెంబర్ కు పోటి చేస్తే దానికి అపోజిషన్ గా మన ముదిరాజ్ ని తయారు చేసి మన మీద పోటి చేపిస్తారని, ముదిరాజులు దాన్ని ఎప్పుడూ నమ్మకూడదని, ఎందుకంటే దాని వెనుక అంతర్యం ఏమిటంటే మనకు మనకే ఫోటో పెట్టి వాళ్ళు నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం మనకు ఆలాంటి పరిస్థితులు తీసుకొస్తున్నారు.

# వరద బాధితులకు కనీస నష్టపరిహారమందించని ప్రభుత్వం

**- నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- హన్మకొండ:
వరంగల్ ప్రజలు నీట మునిగి ఆర్థికంగా నష్టపోయి తినడానికి తిండి, తాగడానికి నీల్లు లేక అవస్థలు పడుతుంటే బాధితులకు కనీస నిత్యవసర సరుకులు కూడా పంపిణి చేయని దుస్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. బుదవారం హన్మకొండ విశాల్ భవన్లో వరంగల్ మహానగర సమస్యలపై (ట్రైసిటీస్) సమస్యలపై అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వరంగల్ నగరాన్ని ఒక పద్దతి ప్రకారం ద్వంసం చేస్తున్నారు అందులో భాగంగానే ఈ మధ్య వరంగల్, హన్మకొండ నగరాలు వరదల్లో కొట్టుకుపోవడం జరిగిందన్నారు. గత ఏడాది జరిగిన వరద నష్టం యొక్క ఎక్స్‌గ్రేషియా ఇంత వరకు విడుదల చేయలేదు. వెంటనే ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలన్నారు. అర్హులైన నిరుపేదలందరికి డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వాలన్నారు. డ్రైనేజీలపై అక్రమంగా కడుతున్న కట్టడాలపై చర్యలు ఎప్పటిలోగా తీసుకుంటారో చెప్పాలన్నారు. వరదల వలన ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఇంత వరకు ఎక్స్‌గ్రేషియా అందచేయలేదు. త్వరితగతిన వాటిని అందచేయాలి. వరద వలన పోగొట్టుకున్న సర్టిఫికెట్లను, ఆధార్‌కార్డులను వారికి తిరిగి అందచేయాలి. వరద భీభత్సంతో తుడుచుకుపోయిన కుంటలు నాళాలు, రోడ్లను యుద్ద ప్రాతిపాదికన పునరుద్దరించాలన్నారు. వరద నీరు బయటపోయే విధంగా ఏర్పాటు చేయాలి. లేని యెడల నగరం మొత్తం వరద నీరుతో ముగిపోతుంది. సత్వరమే వరద నీరు బయట పోటే విధంగా ఏర్పాటు చేయాలి. ప్రజా ప్రయోజనాల రిత్య నగరంలో అత్యవసరమైన వంతెనలను వెంటనే అందుబాటులోకి తేవాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య కూర పాటి వెంకటనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్డ కొత్తలో నగరానికి వచ్చిన సీఎం కేసిఆరన ప్రతి సంవత్సరం నగరాభివృద్ధికి 300 కోట్ల రూపాయలు ఇస్తానని వాగ్ధానం చేశారు. ఆ



లెక్కన ఆ తొమ్మిది ఏండ్లలో 2700 కోట్లు బాకీ అయినాడు. కాబట్టి వరంగల్‌ఉ వస్తే అవి ఇచ్చిన తర్వాతనే మాట్లాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, కేయూ ప్రొఫేసర్ శేషు, సయ్యద్‌వలి, ఉల్లా ఖాద్రి, సోను రామ్మూర్తి, బీసీ ఉద్యమ నేత సాయిని నరేందర్, కేయూ జాక్ తిరుపతి యాదవ్, పిట్టల శ్రీనివాస్, డా.కే. వీరస్వామి, కే.శివాజీ, ఎస్‌కే. బాబాబ, ఖాదర్‌అలీ, కే.జయశంకర్, ఎం. మనోహర్, సయ్యద్, ఫజిఉల్లా మిర్జా, అజి జుల్లా బేగ్, ఎస్.హరీష్, సీహెచ్ కుమార స్వామి, పీడీఎస్‌యూ విజయ్ ఖన్నా, సాయి రెడ్డి, బి. సురేష్, కన్నం సునీల్, డా.శంకర్, వేల్పుల, కే.సాయిరెడ్డి, ఆర్.రమేష్ దేవా, వెంకట్‌రెడ్డి, ప్రేంసుందర్, పుట్ట రవి, ఎం.శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.


# బీసీ విద్యార్థులపై ప్రభుత్వానికి వివక్ష ఎందుకు..?

ప్రభాతవార్త- హన్మకొండ
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తిగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా విక్షత చూపుతుందని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అభిప్రాయపడ్డారు. కాళోజి సెంటర్ నందు తెలంగాణ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు వినయ్ చారి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న డా.శేషు మాట్లాడుతూ ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ప్రభుత్వము పూర్తిగా ఫీజు రియంబర్స్మెంట్ చేయకుండా



ఫీజులు చెల్లింపుపై ఆంక్షలు పరిమితులు పెట్టడం వలన ఫీజులు చెల్లింపు ఆర్థిక భారంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఎంసెట్‌లో పదివేల ర్యాంకు కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ప్రభుత్వమే 35 రూపాయల ఫీజు కాకుండా పూర్తిగా ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము బీసీ విద్యార్థులకు కూడా ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించే వరకు వివిధ రూపాలలో ఉద్యమిస్తామని తెలియజేశారు. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో బీసీ విద్యార్థులకు పూర్తిగా ఫీజులు చెల్లించటానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దారబోయిన చిన్నాల యశ్వంత్‌యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కిడ్నీ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం




ప్రభాతవార్త- హన్మకొండ:
హన్మకొండలోని వేయిస్థంబాల గుడి ఎదుట శ్రీనివాస కిడ్నీ హాస్పిటల్లో బుదవారం ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మొదటి అంతస్తులో ఉన్న ఆపరేషన్ థియేటర్లో షార్ట్ సర్క్యూట్‌తో ఆగ్ని ప్రమాదం బెడ్లు అందులోని వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. పేషెంట్లను సురక్షిత ప్రాంతానికి తరళించిన ఫైర్ సిబ్బంది 101 ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
మండలంలోని తీర్మలాయపల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన సాంబరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం ఆయన బాల్య మిత్రులు ఎస్ఎస్‌సి 2007-2008 బ్యాచ్ స్నేహితులు 28,300 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గజవెల్లి ప్రసాద్, గోగుల రమణాకర్, మామిడాల రమేష్, మేడ సుధాకర్, జలగం యాకయ్య, మునిగాల రాజశేఖర్, సుంకరి సతీష్, గిరగాని శ్రీను, గూడూరు ప్రేంచంద్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సెప్టెంబర్ 16 వరకు శ్రావణ మాసోత్సవ వేడుకలు

**పరకాల, ఆగస్టు 16, ప్రభాతవార్త**



పరకాల భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి సెప్టెంబర్ 16 వరకు నెల రోజుల పాటు శ్రావణ మాసోత్సవ పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఆలయంలో నెలరోజుల పాటు జరిగే శ్రావణమాసానికి సంబం ధించిన ఆలయం తరపున పూర్తి ఏర్పాట్లు చేశామని చైర్మన్ తెలి పారు. నేడు స్వామివారికి గర్భగుడిలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, 21న నాగుల పంచమి రోజున ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, 25న వరలక్ష్మీ వ్రతం, 31న రాఖీపౌర్ణమి సందర్భంగా స్వామికి క్షీరాభిషేకం, 4న సోమవారం రుద్రభిషేకం, 7న శ్రీకృష్ణష్టమి, 9న అర్థబి షేకం, 11న సోమవారం రుద్రాభిషేకం, 13న మాస కళ్యాణోత్సవం, 15న నిత్యనిధి వృషభ హోమం, 16న స్వామికి మహపూర్ణహరతి, ప్రత్యేక పూజలతో శ్రావణ మాసోత్సవం పూజలు ముగియనున్నాయని చైర్మన్ తెలిపారు.

### నేటి నుంచి శ్రావణమాస పూజలు..

శ్రావణ మాసం గురువారం నుంచి ప్రారంభమవుతోంది.మంగళవారం రోజు మంగళ గౌరీ వ్రతం, శుక్రవారం వరలక్ష్మీ వ్రతం, నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి, హయగ్రీవ జయంతి, శ్రీకృష్ణాష్టమి, పొలాల అమావాస్య లాంటి పర్వదినాలు ఉండడం ఈ మాసం ప్రత్యేకత.గురువారం, ఆదివారాల్లో గ్రామ దేవతలకు బోనం ఎత్తడం,మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా మారింది.సకల దేవతా మూర్తులు దీవెనలిచ్చే పుణ్య మాసం కావడంతో ఊరూ వాడా అధ్యాత్మిక శోభ సంతరించుకుంది.శ్రావణ శుక్ర వారం రోజున లక్ష్మీదేవి ఆరాధనకు శ్రేష్టమైన రోజు కావడంలో ఇంటింటా లక్ష్మీ కళ అనుగ్రహిస్తుంది.మహిళలు శ్రీవరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.వాయనంలో పసుపు,కుంకుమ, గంధ, గాజులు, జాకెట్ ముక్క, నానబెట్టిన శనగలు,పూలు, పండ్లు రెండు తమల పాకులు,వక్కలు సమర్పించుకుంటారు.




## హరీష్‌రావు, ఎర్రబెల్లికి ధన్యవాదాలు తెలిపిన డా.సుధాకర్‌రావు

ప్రభాతవార్త-హన్మకొండ:



ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్యే డా.ఎన్. సుధాకర్‌రావు రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య, శాఖల మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలుపగా, ఇరువురు మంత్రులు శుభాకాంక్షలు తెలియచేసి, సీఎం కేసిఆర్ ఆశయాలను నెరవేర్చేలా ప్రజలకు మరింత సేవ చేసేలా కృషి చేయాలని డా.నెమ్మురుగొమ్ముల సుధాకర్‌రావుకి సూచించారు. సుధాకర్‌రావుతో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఆకుల లలిత తదితరులు ఉన్నారు.

## ఆపత్కాలంలో ఆపద్భాందవుడు సీఎం కేసిఆర్

**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త- హన్మకొండ:



రాష్ట్రంలోని పేద ప్రజలు ఆపత్కాలంలో ఉన్నప్పుడు ఆదుకునే ఆపద్బాందవుడు సీఎం కేసిఆర్ అని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కొనియాడారు. హన్మకొండ లోని అజరా హాస్పిటల్‌లో స్వయారన చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాస్పిటల్‌కి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ చెక్కును అందజేశారు. కుమార్‌పల్లికి చెందిన విజయ్‌కుమార్‌కి రూ. 4లక్షల విలువైన సీఎం సహాయనిధి ఎల్‌ఓసీ చెక్కులను మంజూరి చేయించి బాధిత కుటుంబాలకు తన చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల ప్రాణాలను విలువిచ్చి వారి కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నాని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉండి వైద్య ఖర్చులు చెల్లించలేని పరిస్థితుల్లో పేద ప్రజల కోసం అండగా నిలుస్తానని పేర్కొన్నారు.

## సంపద్రాయ వేడుకలకు వేదిక తెలంగాణ

**- సంస్కృతి ప్రతిభింభించేలా సంబరాలు**

**- తీజ్ ఉత్సవాల్లో చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త- హన్మకొండ:



హన్మకొండ రాంనగరంలోని బంజరు కాలనీలో గిరిజన సంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన పేదలు చీఫ్‌విప్‌కు ఘన స్వాగతం పలికారు. ఉత్సవాల్లో పాల్గొన్న చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ గిరిజనుల సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చీఫ్‌విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సబ్బండ వర్గాలు తమ సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారని, మన సంస్కృతి ప్రతిభింబించేలా సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సుగునాకర్, రెడ్డి బిక్షపతి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**
అటల్ బిహారీ వాజపేయి వర్ధంతిని ఘనంగా నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గ బిజెపి రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి .బుధవారం నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బీహారీ వాజపేయి(1924 డిసెంబర్ 25–2018 ఆగస్టు 16) మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్లో జన్మించిన అటల్ బీహార్ వాజ్పూయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడు.ఈయన బ్రహ్మచారి.ఇతను మొదటి సారిగా రెండవ లోక్‌సభకు ఎన్నికయ్యారు. మధ్యలో 3వ,9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్ సభ ముగిసే వరకు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండు సార్లు రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు.1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి,1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పని చేశారు.1996లో తొలిసారిగా ప్రధాన మంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది.1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు.1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు.అలుపెరగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది.మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు.అనారోగ్య కారణాల వల్ల క్రియాశీల రాజకీయాల నుండి తప్పుకున్నారు.ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12,2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది.ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25ను సుపరిపాలన దినంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వేద్దెపల్లి నరసింహారాములు, వరంగల్ జిల్లా



బిజెపి ప్రధాన కార్యదర్శి రేను శ్రీనివాస్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి చిలువేరు రజనిభారతి, నర్సంపేట బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజేందర్, యువ మోర్చా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు కొమండ్ల సప్తగిరి, ద్వారకపేట శక్తి కేంద్ర ఇన్చార్జి చింతమ్ విజయ రాణి, ఖానాపూర్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మండవ కస్తూరి, ఖానాపూర్ యువమోర్చా నాయకుడు మండవ నరేష్, ఖానాపూర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**నెక్కొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త**
టేకులతండా గ్రామపంచాయతీకి చెందిన తేజావత్ జామ్లా అనారోగ్యంతో మరణించాడు. ఇట్టి విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరియు మండల పార్టీ నాయకులు వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టీపీసీపీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్, నాయకులు కుసుమ చెన్నకేశవులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మైపాల్‌రెడ్డి, తండా నాయకులు మాజీ ఎంపిటిసి, బానోతు రామ్‌దన్, నాయక్, మాలోతు శ్రీనివాస్, మండల యువ నాయకులు జాటోతు అనిత నాయక్, తేజావత్ వస్రం, తేజావత్ వంశీ, తేజావత్ జీవుల తేజావత్ బద్రు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు యువజన కాంగ్రెస్



**నల్లబెల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలం లోని మామిండ్ల వీరయ్య పల్లె గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తమ సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు చెంచు కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు యువజన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, క్లస్టర్ ఇంచార్జి చిట్యాల ఉపేందర్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏడుకుల సంపత్‌రెడ్డిలు మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కొత్తగా తీస్కువచ్చిన గృహలక్ష్మి, బీసీ బందు కార్యక్రమాలు మరోసారి ప్రజలకు మోసం చేస్తూ ఎన్నికలలో లబ్ధి పొందే కొరకే అధికారంలోకి రాగానే చేయబోయే కార్యక్రమాలని గ్రామ ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయబోయే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతులకు రైతు కూలీలకు పెట్టుబడి సయం 15వేల రూపాయలు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఐదు లక్షల రూపాయలు వరకు, ఆరోగ్యశ్రీ పథకం కింద ఎటువంటి అనారోగ్యం భారిన పడిన వారందరికి ఐదు లక్షల వరకు ప్రభుత్వమే బరించే విధంగా ఆరోగ్యశ్రీ పథకం, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, వృద్ధులకు, వితంతువులకు 4వేల, వరకు పింఛన్ కార్యక్రమం, యువతీ యువకులకు నిరుద్యోగ బృతి, లక్ష ఉద్యోగాల భర్తీకి కాంగ్రెస్ పార్టీ చేస్తుందని వివరిస్తూ ఇలాంటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాదె సుదర్శన్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నల్గొండ సుధాకర్, ఎన్ఎస్‌యూఐ నాయకులు బేతి భరత్, బీసీ సెల్ మండల కార్యదర్శి పెండ్లి గోవర్ధన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వల్లె పైడి, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు నరేష్, నాయకులు పొన్నాల మల్లారెడ్డి, కూస చెన్నారెడ్డి, అమరేందర్, మేడిద కృష్ణ, గోతుకుల నర్సి రెడ్డి మేడిద అమరేందర్ పాల్గొన్నారు.

## నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం



**ఖానాపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త**
మండలంలోని మంగళవారిపేట ఏజెన్సీ గ్రామానికి చెందిన ఇల్లు నష్టపోయిన కుటుంబాలకు ఏటూరు నాగారం ప్రాజెక్టు ఐఏఎస్ అధికారి అంకిత్ ఆర్థిక సహాయం, నిత్యవసరకులను అందించారు. ప్రాజెక్టు ఆఫీసర్ మాట్లాడుతూ ఖానాపూర్ సిఫార్సు మేరకు ఐడిఓ నుండి తక్షణ సహాయంగా ఒక్కో కుటుంబానికి రూ.10వేల చెక్కును మొత్తం 16 కుటుంబాలకు ఇళ్ల నష్టాల మరమ్మత్తుల కోసం జారీ చేసినట్లు తెలియజేశారు. తక్షణ ఉపశమనం కోసం కిరాణం కిట్ 25 కిలోల సన్న బియ్యం బ్యాగ్, 5 కిలోల కందిపప్పు, 3 లీటర్ల పల్లీ ఆయిల్, 3 కిలోల చెక్కర, చింతపండు, ఉల్లిపాయలు, పసుపు పొడి, కారం పొడి, టీపొడి, సబ్బులు, ఉప్పు, బిస్కెట్లు, టూత్ బ్రష్, టూత్ పేస్ట్ మొదలైనవి మంగళవారిపేట గ్రామస్తులకు పంపిణీ చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ, పేద గిరిజనులకు ఐటీడీఏ నుంచి ఆర్థిక సహాయం, కిరాణా సామాగ్రి అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జె.వసంతరావు, గణాంక అధికారి ఎం.రాజ్‌కుమార్, మండల పరిషత్ అధ్యక్షుడు ప్రకాష్‌రావు, తుడుందెబ్బ సంస్థ గొంది నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## తిమ్మంపేట గ్రామ మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం



**దుగ్గొండి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
తిమ్మంపేట గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్ గైనకాలజిస్ట్ స్పెషలిస్ట్ డా.సంధ్యారాణి సహకారముతో మహిళలకు ప్రత్యేకంగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని సర్పంచ్ మోడెం విద్యాసాగర్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్స్ శ్రీదేవి, దేవేంద్ర, రజిత, హాస్పిటల్ వైద్య బృందం, గ్రామ మహిళ సోదరీమనులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

**-మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి**

**నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**



ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేస్తూ ఉద్యోగుల బతుకులతో కేసీఆర్ సర్కారు చెలగాటం ఆడుతుందని మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి మూల స్తంభాలైన ఉద్యోగులను ముప్పుతిప్పలు పెడుతున్న ఘనత కేసీర్ సర్కార్‌కే దక్కుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు,నర్సంపేట మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు.వ్యవస్థలో ఆర్థిక క్రమశిక్షణ లోపించడం వల్ల ఉద్యోగులను బ్యాంకు అప్పుల ఎగవేతదారులగా మార్చారని విచారం వ్యక్తం చేశారు.మూడున్నరేళ్ళుగా నెలవారి వేతనాలు 10 నుండి 15వ తారీకు వరకు చెల్లిస్తూ జాప్యం చేస్తూ గోసపెడుతున్నారని అన్నారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రతి నెల రెండవ తేదీన వేతనాలు చెల్లించడం ఎలా సాధ్యమవుతోందని నిలదీసారు.లక్ష 50 వేల మంది ఉద్యోగులకు చెందిన భవిత్యనిధి సొమ్ము రూ.15 వేల కోట్లను ఇతర అవసరాలకు వినియోగిస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు.3 లక్షల మంది ఉద్యోగులకు సంబంధించిన జీవిత భీమా సంస్థలో జమ అయిన సొమ్ము సంగతి కూడా అంతే అన్నారు.రెండేళ్లుగా భవిష్య నిధి ఖాతా సొమ్ము చెల్లింపులు చేయకపోవడం మానసిక క్షోభ అనుభవిస్తున్నారని వివరించారు.ఆసుపత్రి ఖర్చుల కోసం అప్పులు చేసి బిల్లులు సమర్పిస్తే ఏడాది గడిచినా చెల్లింపులు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు.పిఆర్సి అమలు చేశారంటూ జబ్బలు చరుచుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగస్తులను దగా చేసిందన్నారు బిజెపి అధికారంలోకి వస్తేనే ఉద్యోగస్తులు బతుకులు బాగుపడతాయని, అప్పుల కుప్పగా మిగిలిన రాష్ట్రం మరింత ఆగం కాకుండా ఉంటుందని చెప్పారు.ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ వద్దెపల్లి నర్సింహరాములు, నెక్కొండ మాజీ ఎంపిపి అజయ్‌కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేను శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రజిని భారతి, పృధ్వీరాజ్, సందీప్, పాల్గొన్నారు.

## నర్సంపేట బీసీ కళాశాల గర్ల్స్ హాస్టల్లో సీట్ల సంఖ్య పెంచాలి



**నర్సంపేట,ఆగస్టు 16, ప్రభాతవార్త**
నర్సంపేట బీసీ కళాశాల గర్ల్స్ హాస్టల్లో సీట్ల సంఖ్య పెంచాలని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు నిరసన చేశారు.ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి వివిధ జిల్లాల్లో నుండి మరియు వివిధ మండలాల నుండి ఉన్నత విద్య అభ్యసించేందుకు దూర ప్రాంతాల నుండి నర్సంపేటకు ప్రతి రోజు ప్రైవేట్ వాహనాలలో మరియు బస్సుల్లో ప్రయాణిస్తూ విద్యను అభ్యసిస్తున్నారు. చాలామంది బీటెక్ మరియు బీఫార్మసీ డిగ్రీ మరియు ఇంటర్ చదువుకునే విద్యార్థినీలు నర్సంపేట గర్ల్స్ హాస్టల్ ప్రవేశం కోసం వెళుతున్న సందర్భంలో కళాశాల హాస్టల్లో సీట్లు సరిపడ లేకపోవడంతో విద్యార్థులు గత రెండు నెలల నుండి హాస్టల్ చుట్టూ తిరుగుతున్న సంబంధిత అధికారులు బీసీ సంక్షేమ అధికారులు పట్టించుకోకపోవడం వలన బీసీ విద్యార్థినీలు ఉన్నత విద్య అభ్యసించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున సంబంధిత బీసీ సంక్షేమ అధికారులు తక్షణమే స్పందించి బీసీ కళాశాల గర్ల్స్ హాస్టల్లో సీట్ల సంఖ్య పెంచి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు. సిద్దు, ప్రశాంత్, ప్రవళిక, గంగ, అమూల్య, రమ్య, ఎండి హరిమ, శాంతి, వసంత, ప్రియతూంక, మేఘన పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

**♦మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి పత్రం ♦సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ♦ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్**



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** సెకండ్ ఏఎన్ఎంల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ఏఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మె మొదటి రోజును ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను పరీక్షతో సంబంధం లేకుండా రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. ఈ విషయంపై గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి పత్రం అందజేశారు. కరోనా సమయంలో సైతం ప్రాణాలకు తెగించి సేవలందించినట్లు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన పేర్కొన్నారు. నిరసనకు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, మండల అధ్యక్షులు అహ్మద్ పాషాలు సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో ములుగు జిల్లాలోని 13 పిహెచ్‌సి లకు సంబంధించిన ఏఎన్ఎంలు 70 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పాయం సరోజన, కోడి సుజాత, సిలువేరు వజ్ర, సూర్యకాంతం, సులోచన, ఆదిలక్ష్మి, రజిత, సుజాత, వెంకటమ్మ, నాగమణి, శకుంతల, సరిత, లలిత, స్వర్ణలత, సుశీల, శోభ, రాజ్యలక్ష్మి, సుమలత, శారద, లలితాకుమారి, ఛాయాదేవి, రాజేశ్వరి, లక్ష్మి, వెంకటరమణ, వీరలక్ష్మి, సరిత, తిరుమల, రమాదేవి, నాగ శిరీష, సోమలక్ష్మి, సీతారామమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ద్వారా ఆర్థిక సాయం అందజేత



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 16, ప్రభావార్త:** ఇటీవల భారీ వర్షాలకు, వరదలకు నష్ట పోయిన వరంగల్ జిల్లా, ఖానాపూర్ మండలం, మంగళవారి పేట గ్రామానికి చెందిన ఏజెన్సీ గిరిజనులకు స్థానిక ఐటీడీఏ ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం మరియు నిత్యవసర సరుకులను బుధవారం పీవో అంకిత్ అందజేశారు. ఈ సందర్భంగా పీవో బాధిత కటుంబాలకు ఒకొక్క కుటుంబానికి తక్షణ సాయం కింద రూ. 10,000 చెక్కు చొప్పున 16 కుటుంబాలకు అందజేశారు. అలాగే ఒకొక్క కుటుంబానికి నిత్యవసర సరుకుల కిట్లు 25 కేజీల రైస్ బ్యాగ్, 5 కేజీల కంది పప్పు, 3 లీటర్ల పల్లి నూనె, 3 కేజీల పంచదార, చింత పండు, ఉల్లిపాయలు, పసుపు, బిస్కెట్లు, తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత గిరిజనులు మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా మాకు ఈ ఆర్థిక సహాయం అందినందుకు హర్షం వ్యక్తం చేసినందుకు సంస్థకు, పీవో అంకిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఎస్‌వో రాజ్ కుమార్, మండల పరిషత్ అధ్యక్షులు ప్రకాష్ రావు, గొంది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జేఏసి సమావేశాన్ని విజయవంతం చేయండి



**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు16,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక అర్అండ్‌బి అతిథి నివాసం అవరణలో మాదిగ జేఏసి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా అసెంబ్లీ ఇంచార్జీ యాసం రమేష్ హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ అమలు వలన తీవ్రంగా నష్టపోయిన మాదిగలు అని రిజర్వేషన్‌ను జనాభ ప్రాతిపధికన ఎవరి వాట వారికి దక్కాలని మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తున్నాం అని కేంద్రప్రభుత్వం రిజర్వేషన్ వర్గీకరణను రాష్ట్రాలకి అప్పగించాలని అయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంజి, ఉపాధ్యక్షులుపాల్గోన్నారు.

## వరద బాధిత గౌడ్ కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త** కొండాయి, మాల్యాల గౌడ్ వరద బాధితులకు కల్లు గీత కార్మిక సంఘం ములుగుజిల్లా కమిటి ఆధ్వర్యంలో గౌడ్ కుల స్తుల ద్వారా సేకరంచిన విరాళాలతో బియ్యం, నిత్యావసర వస్తువులు 14మంది బాధిత కుటుంబాలకు ఏటూరునాగారం ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ గౌడ్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. వాట్సాప్ గ్రూపులో గౌడన్నల వరద సహాయం అని పెట్టగానే సహాయం చేసిన ప్రతి ఒక్క గౌడ్ బంధువుకు పేరు పేరున జిల్లా కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేసున్నామని అన్నారు. గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన శ్రీహరి గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి పంజాల ఉదయ్ కుమార్ గౌడ్, చిక్క అశోక్, అరెల్లి వెంకన్న గౌడ్, చిక్క నాగయ్య గౌడ్, అరెల్లి రాజేష్ గౌడ్, బొల్లికొండ వీరాస్వామి గౌడ్, తాటి నవీన్ గౌడ్, చంద్రం గౌడ్ పాల్గొన్నారు.

## జడ్పీ సీఈఓను సన్మానించిన పీఆర్టీయుటిఎస్



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేసిన సేవను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న ములుగు జడ్పీ సీఈఓ ప్రసూన రాణిని ములుగు జిల్లా పీఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డిల ఆధ్వర్యంలో సంఘం నాయకులు జడ్పీ క్యాంపు ఆఫీస్‌లో శాలువాతో సన్మానించారు. ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు నాగేశ్వర్ రావు, ముకుంద రెడ్డి, సంజీవ రెడ్డి, కంచు ప్రబాకర్, కోకిల శ్రీరంగం, అడిచర్ల రాజయ్య, ఎస్. వీరెందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

**పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి**



**వెంకటాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి అన్నారు. 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వెంకటాపూర్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం మూడు రంగుల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరలు రెండు వందల సంవత్సరాలు పాలించి, ప్రజలను చిత్రహింసలకు గురిచేసి దేశంలోని సంపదను దోచుకున్నారని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వీరమనేని సీతారామరావు, సీఈఓ శంకర్, డైరెక్టర్లు రాజేందర్, పంబిడి మహేందర్ రావు, అల్లెపు రాజమొగిలి, కొప్పుల అయిలు కోమురు, బోయిని రజిత, ఇటుకల రాధమ్మ, మందల వెంకటరమణా రెడ్డి, కోడూరి రమేష్, బానోతు సంపత్, పోతరవేని రేణుక, సిబ్బంది శ్రీకాంత్, రమేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## తీజ్ పండుగకు మంత్రి,ఎంపీ, కలెక్టర్‌కు ఆహ్వానం



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ములుగు పట్టణ కేంద్రంలో తీజ్ పండుగ చివరి రోజు ఈ నెల 17న జరిగే కార్యక్రమానికి తీజ్ పండుగ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి సత్యవతి రాథోడ్‌ను, ఎంపీ మాలోతు కవితను, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని, పీఓ ఐటిడీఏ అంకిత్‌ను, ఎస్పీ గౌస్ ఆలం, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్‌లతో పాటు పలు వురిని కలిసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, నాయకులు పోరిక సర్వన్ కుమార్, కుమార్ పాడియా తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌ను కలిసిన సీఈఓ



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిణి అవార్డు పొంది, ప్రశంసా పత్రం అందుకున్న ములుగు జడ్పీ సీఈఓ ప్రసూనా రాణి ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ సీఈఓను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాకు సేవలందించడం ద్వారా ఉత్తమ అధికారిగా గుర్తింపు రావడం జిల్లా ప్రజలకు గర్వకారణమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏహెచ్ఎస్ గతంలో పనిచేసిన ఏఎన్ఎంలను తీసుకోవాలి

**గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మంకిడి క్రిష్ణ**



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని రాయినిగూడెం ఆశ్రమ పాఠశాలలో జూలై 2009 నుండి ఏప్రిల్ 2011 వరకు చాలీచాలని వేతనాలతో (రూ.2000) పనిచేసిన ఏఎన్ఎంలను ఇప్పటి ఏఎన్ఎం పోస్టుల్లో తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మంకిడి క్రిష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం ములుగు మండల ముఖ్య నాయకుల సమావేశం గొంది సాంబయ్య అధ్యక్షతన రాయిని గూడెం గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంకిడి క్రిష్ణ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసి ఏఎన్ఎంలకు ఐటిడిఏ జీతాలు ఇవ్వలేమని ప్రైవేటు ఏజెన్సీ లకు అప్పగించిందని తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం గిరిజన సంక్షేమ శాఖ నుండి ఏఎన్ఎం పోస్టులకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవడం జరిగిందని, పాతవారికి ఇవ్వాలని ఆయన అన్నారు. ఐటిడిఏ పీఓ స్పందించి గతంలో పనిచేసిన వారికే ఈ పోస్టులు కేటాయించాలని లేనట్లయితే గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆగబోయిన సాంబయ్య, గొంది సాంబయ్య, పాయం నర్సయ్య, కొప్పుల శ్రీను, గొంది ముత్తరావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఓటు నమోదు కొరకు పూర్తి స్థాయి కార్యచరణ రూపొందించుకోవాలి




## ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్

**ప్రభాతవార్త- హన్మకొండ:**
రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఓటరు నమోదు కొరకు పూర్తి స్థాయిలో కార్యచరణ రూపొందించుకొని పకడ్బంధీగా అమలు చేసే విధంగా జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుదవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల, ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల సంవత్సరం అయినందుకు ఎన్నికల నిర్వాహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పట్లతో సిద్దంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువత, యువకులు, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగుల ఓట్ల నమోదు కొరకు కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఓటు నమోదు ఓటు హక్కు వినియోగంపై చూనావ్ పాఠశాలలు, ఎలక్ట్రో లిటరసీ క్లబ్స్, శిబిరాల నిర్వాహణ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2023 కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్జీ, జీఎం ఇండ్రస్టీస్ హరిప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి పనులను పరిశీలించిన డీపీవో



**దుగ్గొండి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
మండలంలోని గిర్నిబావి, శివాజీనగర్, తొగర్రాయి గ్రామాల్లో గ్రామాభివృద్ధి పనులను డీపీవో కల్పన బుదవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డులు, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలను ఆమె తనిఖి చేసి వాటి పురోగతిని తెలుసుకున్నారు. పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి గ్రామస్థాయి సిబ్బంది కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీ రికార్డుల తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్పివో వెంకటేశ్వర్లు, ఎంపివో శ్రీధర్గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగు పోలీసులను

# అభినందించిన ప్రభుత్వ విప్

### జిల్లాలో ఎస్పీ పనితీరు భేష్

### వరదల్లో చిక్కుకున్న ప్రజలను ములుగు పోలీసులు ప్రాణాలకు తెగించి కాపాడారు

### మంత్రి సత్యవతి సైతం అభినందించిన వైనం

**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
ములుగు జిల్లాలో పోలీసుల పనితీరు చాలా బాగుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ప్రభాకర్ రావు అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించడమే గాక ములుగు జిల్లాలో వరదల సమయంలో ములుగు ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేసిన సేవలను ఆయన పదే పదే కొనియాడారు. ఏకధాటిగా కురిసిన కుంభవృష్టికి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమంతా జలమయమై ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో మేడారం, మల్యాల, దొడ్ల, కొండాయి, బూర్గుపేట, ఏటూరునాగారం ముంపు గ్రామాలు, కన్నాయిగూడెం ప్రాంతాలలో వరదల్లో చిక్కుకున్న ప్రజలను పోలీసులు ప్రాణాలకు తెగించి కాపాడారని ఆయన పేర్కొన్నారు. రాత్రనక పగలనక నిద్రాహారాలు మాని పోలీసులు ప్రజలను కాపాడటం అభినందనీయమని తెలిపారు. ముత్యాంధార జలపాతం సమీపంలో పొంగిన వాగుల కారణంగా చిక్కుకున్న సుమారు 80 మంది పర్యాటకులను జిల్లా ఎస్పీ స్వయంగా అక్కడికి తన సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో వెళ్లి రాత్రి 1 గంట వరకు శ్రమించి వారందరని కాపాడి ఏటూరునాగారం తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. ఇంత సాహసానికి ఒడిగట్టిన పోలీసుల సేవలు మరువలేనివని ఈ సందర్భంగా నేను వారిని అభినందిస్తున్నానని ప్రభాకర్ రావు తెలిపారు.



కాగా ఇదే వేదిక వద్ద ములుగు జిల్లా ఓఎస్డీ అశోక్ కుమార్, ఏటూరునాగారం ఏఎసీ ్వ సంకీర్త, ములుగు డీఎస్పీ రవీందర్, పస్రా సిఐ శంకర్లకు ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపితి, ఎస్పీ గౌస్ ఆలంల చేతుల మీదుగా ఉత్తమ పోలీసు అవార్డు అందజేశారు. అలాగే గోల్కొండలో సిఎం కేసిఆర్ చేతుల మీదుగా ఏఎస్ఐ రాంబాబు, స్పెషల్ పార్టీ కానిస్టేబుల్లు శ్రీకాంత్లు అవార్డు అందుకోవడంతో జిల్లా ఎస్పీ వారిని అభినందించారు. ఇదిలా ఉంటే ములుగు కలెక్టరేట్లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఇంచారీ జ మంత్రి సత్యవతి రాథోడ్ సైతం వరదల సమయంలో ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు చేసిన కృషిని ప్రశంసించారు.

# పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన సెక్టర్ ఆఫీసర్



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలం సెక్టర్ 5 లోని పోలింగ్ స్టేషన్లను సెక్టర్ ఆఫీసర్ అజిత్ బుధవారం పరిశీలించారు. వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్, రామంజపురం, పాలంపేట, గుంటూరుపల్లె, నారాయణగిరి పల్లె, వెల్తుర్లపల్లె తదితర గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లతో పాటు ములుగు మండంలోని ఇంచర్ల గ్రామంలోని పోలింగ్ స్టేషన్లను ఆయన పరిశీలించారు. కాగా వెంకటాపూర్ మండలంలో 25 పోలింగ్ స్టేషన్లుండగా, మొత్తం 18,597 ఓటర్లు ఉన్నట్లు తెలిసింది. వెంకటాపూర్ లో పోలింగ్ స్టేషన్ల పరిశీలన సందర్భంగా బిల్ కలెక్టర్ రమణ, హెడ్ కానిస్టేబుల్ పి. నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

# కదిలిన అధికార యంత్రాంగం



## పక్కదోవ పడుతున్న ఇంటింటి సర్వే

**మంగపేటరూరల్ ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన గృహలక్ష్మి పథకం కింద పేదవారి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇంటి స్థలాలు ఉన్నవారు ఇండ్లకు దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రకటన విడుదల చేయగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది సొంత ఇంటికల నెరవేర్చుకునేందుకు ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నారు.

2లో..

నిర్లక్ష్యపు సర్వే వలన కలగానే మిగిలిపోనున్న పేదవారి సొంత ఇంటి కల

ఒకే చోట కూర్చోని ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న చుంచుపల్లి పంచాయితీ కార్యదర్శి

నిర్లక్ష్యపు సర్వే వలన అర్హులు అయిన పేదవారికి నష్టం

ఒకే చోట కూర్చుని సర్వే చేయుదం వలన అనర్హులు ఎంపిక అయ్యే అవకాశం ఎక్కువ

## వార్త కథనానికి స్పందన..

**మంగపేటరూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండలం, రమణక్కపేట గ్రామంలో మంగళవారం రోజున గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారి పూర్త సమాచారం సేకరించి సర్వేలో లోపాల ను చూపుతూ ప్రభాతవార్త దిన పత్రికలో వచ్చిన కథనానికి ప్రభుత్వ యంత్రాంగం కదిలి వచ్చింది. వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు రమణక్కపేట గ్రామంలోని దళిత కాలనీలో మంగళవారం రోజున జరిగిన సర్వే యొక్క రిపోర్టులను తెప్పించుకుని దరఖాస్తు దారుల యొక్క ఇంటికి వెళ్లి దరఖాస్తు దారుల యొక్క పూర్తి వివరాలను పరిశీలించి చూడగా మంగళవారం జరిగిన సర్వేలో రిపోర్టులో 4తప్పులు దొరకగా వాటిని సవరించి సరైన వివరాలను పొందుపరిచారు. వార్త పత్రికలో ప్రచురియమైన కథనం నిజమేనని సర్వేలో లోపం జరిగిందని అధికారులు గుర్తించారు. అర్హులైన పేదవారు నష్టపోకుండా సర్వేలో జరిగిన లోపాన్ని గమనించిన అధికారుల దృష్టికి తీసుకువచ్చి పేదలకు అన్యాయం జరగకుండా చూసిన వార్త విలేకరిని మండల అధికారులు అభినందించారు. సర్వేలో బాధ్యాతరహితంగా ప్రవర్తించిన చుంచుపల్లి కార్మదర్శిని మందలించి మరల ఎక్కడ ఎప్పుడు ఇలాంటి తప్పులు జరగకుండా చూస్తాము అని చెప్పడం జరిగింది, ఇందులో మండల ఇంచార్జ్ తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, మండలం పంచాయితీ అధికారి శ్రీనివాస్, రమణక్క పేట గ్రామ పంచాయితీ కార్యదర్శి కోరం రాజు జూనియర్ అసిస్టెంట్, పంచాయితీ కారోబార్ మాజిద్ ఖాన్ తో పాటు గ్రామ యూత్ పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

**ఐనవోలు, ఆగస్టు16, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఉత్తమ ఎంపీపీగా మార్నేని మధుమతి రవీందర్రావు, ఉత్తమ సర్పంచ్గా కత్తి దేవేందర్గౌడ్ అవార్డు అందుకున్న సందర్భంగా వారికి బిఆర్ఎస్ మండల నాయకులు పుష్పగుచ్చం అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్రావు, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, మండల అనుబంధ సంఘాల నాయకులు దుప్పెల్లి కొమురయ్య, మరుపట్ల నరేష్, రాఘవులు, సింగారపు విజయ్భాస్కర్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఆత్మ డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వంద కోట్లతో మార్కెట్ అభివృద్ధి

## నూతన హంగులతో మార్కెట్‌ను తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ నగరంలోని పండ్ల, కూరగాయల మార్కెట్ ప్రాంతీయ, జిల్లా మార్కెటింగ్ అధిఆకరుల నూతన భవన సముదాయ నిర్మాణం కోసం లక్ష్మిపురం కూరగాయల మార్కెట్‌లో నాలుగుకోట్ల 18 లక్షలతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి ఎనమాముల మార్కెట్ చైర్మన్ దిడ్డి భాగ్యలక్ష్మి కుమారస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆధీనంలో నాలుగు కోట్ల 18 లక్షల వ్యయంతో అధికారులు రీజినల్ ఆఫీస్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. 50 కోట్ల మున్సిపల్ నిధులతో జరిగింది. రీజనల్ ఆఫీస్‌కు సంబంధిచినటువంటి అన్ని ఆఫీసుల్లో ఈ కార్యక్రమంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని ఫ్రూట్ మార్కెట్ 28 కోట్లతో నిర్మాణం జరుగుతుందని నూతనంగా మరో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ రెండింటి మధ్యలో నాన్‌వెజ్ మార్కెట్, వెజ్ మార్కెట్ సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే చుట్టు కాంపౌండ్ ఏర్పాటు చేసి బయట ఎవరు అమ్మకాలు జరపగకుండా మార్కెట్‌లోనే వ్యాపారం జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వరంగల్ మార్కెట్ అబ్బురపడే విధంగా తీర్చిదిద్దుతామని ప్రస్తుత నిర్మాణంలో ఉన్న పండ్ల మార్కెట్ 28 కోట్లు, నేడు శంకుస్థాపన చేసిన రీజనల్ ఆఫీసు నాలుగు కోట్ల 68 లక్షలు, అదనంగా పండ్ల మార్కెట్‌కు మరో 27కోట్లు మొత్తంగా 100 కోట్లతో ఈ మర్కెట్ను అభివృద్ధి చేయబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న పండ్ల మార్కెట్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎనుమాముల మార్కెట్ చైర్మన్ దిడ్డి భాగ్యలక్ష్మి, కుమారస్వామి, అడీషనల్ కలెక్టర్ శ్రీవాత్సవ్, మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ మాజీ చైర్మన్లు, నియోజకవర్గ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ కూరగాయాలు పండ్ల మార్కెట్ చైర్మన్ల కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వ్యాపారస్తులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.





# వరంగల్ వార్త

# గద్దె తొలగించి అంబేడ్కర్ ఫోటోకు అవమానం

## నిందితులపై పిర్యాదు చేసిన ప్రజా సంఘాలు



**వరంగల్ అగస్టు 16 ప్రభాతవార్త:**

భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండాను కూల్చి డా,అంబేద్కర్ ఫోటోను అగౌర పరచిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేసాయి. బుధవారం ఖిలావరంగల్ మండలం నక్కలపల్లి గ్రామ శివారులో ఏర్పాట్లు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా భారతదేశ ప్రజలు సిగ్గుపడి తలదించు కునేలా వ్యవహరించిన దోషులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికంగా కొంత మంది ప్రభుత్వ భూమిలో ఉదయం పూట జాతీయ జెండా ఎగుర వేయడంతో సాయంకాలం



భూకబ్జాదారులు బండ బూతులు తిడుతూ జాతీయ జెండాను పికేసి, గద్దెను కాళ్ళతో తన్ని కూలగొట్టి, అంబేద్కర్ ఫోటోను పిచ్చిచెట్లలో పడేసారని ఆరోపించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నక్కలపల్లి గ్రామంలో జాతీయ జెండాను, అంజేద్కర్ ఫోటోను అవమాన పరిచినట్లు నిజనిర్ధారణ జరిగిందని అన్నారు. ఒక వేల జెండా ఎగురవేసిన వారు తప్పు చేసి ఉంటే గ్రామాంలో కూర్చుని మాట్లడు కోవాలని కాని బాతీయ జెండాకు విలువ ఇవ్వకుండా ధ్వంశం చేసి అవమానం చేయడం హేయమైన చర్య అన్నారు. మహిళలను సైతం చూడకుండా బూతులు తిట్టిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# పిట్టల దొర డబుల్ బెడ్ రూములు ఎక్కుడా

## అబద్దాల కోరు ముఖ్యమంత్రి కెసిఆర్ ను గద్దె దింపాలి

## రాష్ట్రంలో బిజెపి వస్తేనే పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ వస్తాయి

## నగరం నీట మునిగితే తండ్రి కొడుకులు ఎక్కడ పడుకున్నారు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ అగస్టు 16 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో పేదింటి కల సాకరం కావాలంటే బిజెపి అధికారంలోకి వస్తేనే సాధ్యం అవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. బుధవారం అటల్ బిహారి వాజ్ పాయ్ అర్థంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు నగరంలోని డబుల్ బెడ్ రూముల పేరుతో కెసిఆర్ తిరిగిన ప్రాంతాలను తూర్పు బిజెపి నాయకులతో కలిసి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ పిట్టల దొర ముచ్చట్లు మాట్లాడే అబద్ధాల కోరు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను గద్దె దింపితేనే పేదలకు సొంతింటి కల సాకారం అవుతుందని అన్నారు. కెసిఆర్ తూర్పు నియోజకవర్గంలో పర్యటించి పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ నిర్మిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే ఏడు సంవత్సరాలు అయ్యిందని అన్నారు. పేదల ఉన్న గుడిసెను తొలగించి రోడ్డున పడేసి నీడ లేకుండా చేసారని కేంద్ర ప్రభుత్వం అటల్ బిహారి అవాస్ యోజన కింద ఇస్తానన్న ఇండ్ల నిర్మాణానికి ఇచ్చే నిధులను పేదలకు రాకుండా అడ్డుకున్నాడని అన్నారు. నగరంలోని ప్రజలకు ఉన్న ఇంటిని కోల్పోయి కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని నగరం నీట మునిగిన తండ్రి కొడుకులు రాలేదని ఇప్పటికీ వరద నష్ట పరిహారం అంచనా వేయడంలో కార్పొరేషన్ అధికారులు విఫలం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ ఇవ్వడూ కేంద్రాన్ని ఇవ్వనివ్వక పేద ప్రజలను గోస పెడుతున్నాడని ప్రజలు తిరగబడే రోజులు సమీపించాయాని అన్నారు. డబుల్ బెడ్ రూమ్స్ అల్లుడు వస్తాడు కల్లు గుడాలు వేయాలి అనే విషయం దేవుడెరుగు నివాసం కోల్పోయి అగమ్యగోచరంగా మారిందని పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేఏస్తున్నారని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంపై తరగబడి తరిమి కొట్టాలని అప్పుడే పేదల పక్షాన నిలబడే బిజెపిని గెలిపించు కోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ ష, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, నాయకులు గంటా రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, కాసు శిల్ప, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, బైరి మురళీకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, ఇనుముల అరుణ్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా నాయకులు మార్టిన్ లూథర్, మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత, ఎస్ సుజాత, మంతెన అనిత, కోట సతీష్, గడల కుమార్, గీవింద్ సింగ్ తూర్పు నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మార్గదర్శకం ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్



**నడికూడ,ప్రభాతవార్త:**

విద్యార్థులకు మార్గదర్శకంగా హన్మకొండ జిల్లా నడికూడ మండల చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ మారుతున్నారు. ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు తాను కూడా స్కూల్ యూనిఫామ్‌లో రావడం ప్రత్యేక ఆకర్షగా నిలవడం పలువురి ఆశ్చర్యానికి గురి చేసింది.తన ఇంటి నుండి స్కూల్ యూనిఫామ్‌లోనే రావడం కొందరు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పొగడ్తలతో పోస్టులు పెట్టడం జరిగింది. విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండేందుకు ఆయన తీరును చూసి పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని తల్లిదండ్రులు, పలువురు గ్రామస్తులు ఆయనను ప్రశంసించారు. అంతే కాకుండా ఆయన పఠశాలలో పలు కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా కూడా అవార్డు తీసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. ఉపాధ్యాయులు అవలంబించే విద్యా విదానాల వలనే విద్యార్థుల భవిష్యత్తు ఆదారపడి ఉంటుంది. విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేందుకు ఆయనే ఒక విద్యార్థిలాగ మారి విద్యార్థులకు విద్యను అభ్యసించడం జరుగుతుంది. ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ పాఠశాలలో ఆయన అవలంబిస్తున్న కొన్ని విద్యా విదానాలను తెలుపుతూ ఫ్లాష్ కార్డుల ద్వారా, అభినయ గేయాల ద్వారా, నాటకీకరణ, డిజిటల్ క్లాసులతో, కాన్సన్ట్రేషన్ పెంచే ఆటలతో, ముఖ్యంగా ఉపాధ్యాయులంటే పిల్లలకు భయం లేకుండా విద్యార్థులతో మమేకమై విద్య నేర్పించడం, ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిలాగా ఉండడం,ఆటల ద్వారా సులభంగా విద్యార్థులకు విద్యను నేర్పించవచ్చని తెలిపారు. అలాగే గ్రామంలో తిరుగుతూ తల్లి దండ్రులతో మాట్లాడి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను కూడా పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యనభ్యసించడం జరుగుతుందని ప్రతీ ఒక్కరు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను, మరియు ప్రతి ఒక్కరిని కోరారు.

# ముస్లీం హక్కుల పోరాట సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అద్యక్షుడుగా మహబూబ్ పాషా

**నడికూడ,ప్రభాతవార్త:**



తెలంగాణ ముస్లీం హక్కుల పోరాల సమితి విద్యార్థి విభాగంలో రాష్ట్ర అద్యక్షునిగా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన మహ్మద్ మహబూబ్ పాషాను నియమించినట్లు తెలంగాణ ముస్లీం హక్కుల పోరాటాల సమితి వ్యవస్థాపక అద్యక్షుడు మహ్మద్ ఫియాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ పాషా కాకతీయ యూనివర్సిటిలో రాజనీతి శాస్త్రంలో పిహెచ్‌డి చేస్తూ ముస్లీం సమస్యలపై,ముస్లీం హక్కులపై పోరాటం చేస్తుంన్నదున అతని సేవలను గుర్తించి ఇందులో రాష్ట్ర అద్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మహబూబ్ పాషా మాట్లాడుతూ నాపై నమ్మకంతో ముస్లీం హక్కుల పోరాట సమితిలో విద్యార్థి విభాగం రాష్ట్ర అద్యక్షుడుగా నియమించినందుకు రాష్ట్ర వ్యవస్తాపక అద్యక్షుడికి,అలాగే నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి,జిల్లా నాయకత్వానికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## జనగామ వార్త



## ఎమ్మార్వోను కలిసిన ఎంపీపీ

ప్రభాతవార్త,ఆగస్టు 16, చిల్పూర్;



మండల కార్యలయంలో నూతన ఎమ్మార్వోగా సరస్వతి బాధ్యతలు చెపట్టిన సందర్భంగా బుధవారం పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీపీ బొమ్మశెట్టి సరిత బాలరాజు ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు.ఈమేరకు ప్రజలకు మేరుగైన సేవలను అందించాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, గుట్ట చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు,రంజీత్‌రెడ్డి,రవీందర్, తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త, ఆగస్టు 16,బచ్చన్నపేట;



నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ వారి ఆర్థిక స్వాలాంబనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని రైతుబందు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడి తెలిపారు.బుధవారం మండలంకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఇందులో మారాటి నర్సింగరావు, ఆంజేయులు, బొడిగం చంద్రారెడ్డి, కర్నాల వేణుగోపాల్, షబ్బీర్ అహ్మద్, గందమల్ల నరేందర్, మహేందర్ రెడ్డి, ఫిరోజ్, సిద్దారెడ్డి, కిష్టయ్య, మల్లేశం, సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పాటు పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

ప్రభాతవార్త,ఆగస్టు 16,స్టేషన్‌ఘనపూర్;

గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు.బుధవారం మండలంలోని అక్కపల్లి గూడేం నుంచి శివాజీనగర్ వరకు చేపట్టిన బీటి రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే పట్టణాలు, రాష్ట్రలు మేరుగుపడుతాయని, గతంలో ప్రభుత్వాలు ఉన్నా పనులు కాకపోయేవని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే గ్రామాలలోని సమస్యలు పరిష్కారం అవుతున్నాయని వాపోయారు. కార్యక్రమంలో అక్కపల్లి గూడెం సర్పంచ్ కడుదుల జ్యోతినర్సీ రెడ్డి, జెడ్పిటీసీ మారపాక రవి, ఇప్పగూడెం సర్పంచ్ జక్కుల పరశురాములు, ఎంపీటీసీ గుర్రం రాజు, తదితరులు ఉన్నారు.



## కొత్త ఓటర్లు ఓటును నమోదు చేసుకోవాలి

ప్రభాతవార్త,ఆగస్టు 16,స్టేషన్‌ఘనపూర్;



కొత్త ఓటర్లు ఓటరు నమోదు చేసుకోవాలని స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో వాసంరామ్మూర్తి తెలిపారు.బుధవారం మండలపరిషత్‌లో జరిగిన సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి మాట్లాడుతూ..నూతన ఓటరు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, ఓటరు జాబితాలో ముఖ్యమైన ప్రముఖుల ఓట్లను గుర్తింపు చేయాలని ఎమ్మార్వోలకు సూచించారు.ఒక పోలీంగ్ బూత్‌లో 1500 మంది ఓటర్లు దాటితే మరోక పోలీంగ్ బూత్‌కు మార్చాలని సూచించారు.అలాగే ఎవరైన నూతన ఓటర్లు ఓటు నమోదు చేయకుండా ఉంటే వెంటనే వారికి నమోదు ప్రక్రీయ చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఘనపూర్ నియోజక వర్గానికి చెందిన ఎమ్మార్వోలు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి భక్తులకు అన్నదానం

ప్రభాతవార్త, ఆగస్టు 16, జఫర్గడ్;

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీవెల్పుగొండ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునే భక్తుకలు శ్రావణామాపసంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య శ్రీలక్ష్మీ నరసింహస్వామి కమిటీ అధ్యక్షులు చిట్టిమల్ల కృష్ణమూర్తి తెలిపారు. కావున ఆలయంకు వేచ్చే భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈమేరకు బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అన్నదాన కమిటి నియమించారు.ఇందులో ఉపాధ్యక్షులుగా బోనగిరిరాజు, కార్యదర్శిగా పాలకుర్తి రాజయ్య, సహాయకార్యదర్శిగా దాంశెట్టి రామయ్య, గందే సీతారాములు, కోశాధికారిగా బోనగిరి శ్రవణ్‌కుమార్, సభ్యులుగా అంచూరి యుగేందర్, ఇమ్మడి అశోక్, రమేష్, సోమేశ్వర్, సోమన్న, రాజ్‌కుమార్, శ్రీనివాస్, వేణుగోపాల్ ఉన్నారు.

## సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

### ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

ప్రభాతవార్త,ఆగస్టు 16, రఘునాథపల్లి;



తెలంగాణాలో ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి సాద్యమవుతుందని, సంక్షేమంలోనూ ముందేజలో ఉందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని నారాయణపేట బానాజీపేట గ్రామంలో ఇటీవలే కురిసిన వర్షాలకు బ్రీడ్జి కులిపోవడంతో రాకపోకలు ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్సీ గ్రామంలో పరిశీలించారు.అనంతరం మేకలగట్టులోని పలురోడ్లను పరిశీలించి త్వరలోనే నిధులను మంజూరి చేయించి ప్రజల సమస్యను తీర్చడం జరుగుతుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల కష్టాలను తెలుసుకున్న నాయకులు ప్రజల్లోనే ఉంటారని, ప్రజామనసున్న నాయకుడైన ముఖ్యమంత్రి పేదలకోసం ఎంతగానో శ్రమీస్తున్నరని తెలిపారు.ఈవిధానంతోనే తెలంగాణలో సంక్షేమాలు నడుస్తున్నాయని పెర్కోన్నారు.కార్యక్రమంలో మారజోడు రాంబాబు, లక్ష్మయ్య గౌడ్, ఎదునూరి గట్టెశం, వేంకటేష్, హుస్సేన్, తదితరులు ఉన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

ఇల్లెందు రూరల్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

ఇల్లెందు మండలంలోని సీఎస్‌పీ బస్తీ గ్రామ పంచాయతీలో ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.రవి గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంతో ప్రజల ముందుకు వెళ్తున్నారు. గ్రామ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం 2023లో అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి వంట గ్యాస్ 500, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇందిరమ్మ ఇండ్లు ఆరోగ్యశ్రీ ప్రతీ కుటుంబానికి నిరుద్యోగ భృతిని చదువుకున్న వ్యక్తులకు వెంటనే అందిస్తామని, ప్రతీ పేదవాడికి భూమి పట్టాలు పోడు భూముల పట్టాలు అందిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కాంగ్రెస్ ప్రభుభుత్వం ఉన్నటువంటి పథకాలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి నిత్యావసరాలు వస్తువులు ప్రజలకు తక్కవ ధరలోని అందిస్తామని రైతు కుటుంబాలకు రుణమాఫీను పంటలపై అధిక ధరలను గిట్టుబాటు ధరలుగా మారుస్తామని అన్నారు.

## మైలారం యువకుడిని అభినందించిన జలగం

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



పంద్రాగస్టు సందర్భంగా వినూత్న రీతిలో ఆలోచించి తన దేశభక్తిని చాటుకున్న యువకుడిని జలగం వెంకటరావు ప్రత్యేకంగా అభినందించారు. కిన్నెరసాని వాగులో తెప్పర్లపై నిలబడి జాతీయ జెండాను ఎగురవేసిన యువకుడి వీడియో జలగం వెంకటరావు మదిని ఆకర్షించాడు. వెంటనే సదరు యువకుడు కుంజా రాజ్‌కుమార్‌కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. అనంతరం తన తండ్రి కుంజా సూర్యనారాయణతో మాట్లాడారు. గ్రామ రైతుల సమస్యలపై చర్చించారు. అధైర్యపడొద్దని, మీకు అండగా ఉంటూ త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి సాహసోపేతమైన విన్యాసాలు చేసేటప్పుడు సేఫ్టీ జాకెట్ ధరించాలని యువకుడికి జాగ్రత్తలు చెప్పారు. భవిష్యత్తులో మంచిగా చదువులో రాణించి మన రాష్ట్రానికి, జిల్లాకు పేరుప్రఖ్యాతలు తేవాలని జలగం కోరారు.

## బెండాలపాడు గొత్తికోయ గ్రామంలో వైద్య శిబిరం

### - పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసిన డాక్టర్ తనూజ

చంద్రుగొండ, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



మండలంలోని బెండాలపాడు గొత్తికోయ గ్రామంలో చంద్రుగొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ తనూజ పాల్గొని వైద్య పరీక్షలు చేసి వ్యాధినిరోధక టీకాలు అందించారు. ఇంటింటికి తిరిగి ఆరోగ్య విషాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలు, గర్భిణీలను వైద్య పరీక్షలు చేశారు. జ్వరం వచ్చిన వారికి రకనతనమూనాలు తీసి ఆర్‌డీటీలు కూడా చేశారు. అందరికీ నెగిటీవ్‌లు వచ్చాయి. అందరికీ ట్రీట్‌మెంట్ చేసి మందులు ఇచ్చారు. జలుబు, దగ్గు, ఉన్నవారికి చిన్న చిన్న రుగ్మతలకు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, హెచ్‌వీ పద్మ, ఏఎన్‌ఎం పుల్లమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశాలు రాజేశ్వరి, నాగమణి, వలంటీర్ వెంకటరావులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు 436 ధరఖాస్తులు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో నూతన మద్యం దుకాణాలకు బుధవారం నాడు 436 ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య తెలిపారు. మదనయం షాప్ లైసెన్సు కోసం అర్హత ఉన్న వారందరూ ధరఖాస్తు చేసుకోవచ్చుని, ఈ విషయంలో ఎలాంటి సిండికేట్‌లకు తావు లేదని, ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులనెవరైనా ఇబ్బంది పెడితే ఉపేక్షించబోమని అన్నారు. ఈ నెల 4 నుంచి నేటి వరకు 1147 ధరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు.

## పల్లెల్లో వైద్యశిబిరాలు నిర్వహించి వ్యాధులను అరికట్టాలి

అశ్వాపురం,ఆగస్టు16,ప్రభాతవార్త.

డెంగ్యూ,మలేరియా,టైపాయిడ్ సీజనల్‌వ్యాధులు విజృంభిస్తున్నందున మండలంలోని మారుమూల గ్రామాలలో వైద్యశిబిరాలు నిర్వహించి వ్యాధులను అరికట్టాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్‌రెడ్డి,మండల ఆర్గనైజర్ కాంపాటి జీవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు.పల్లెల్లో జ్వరాలతో బాధపడుతున్న వారి రక్తనమూనాలను సేకరించి,తగిన వైద్యం అందించాలని,సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోళ్ళ వెంకటేశ్వర్లు,కీర్తి,కృష్ణ,సమ్మయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సినిమాను వీక్షించేలా ఏర్పాట్లు చేయాలి

**- విద్యార్థులతో కలిసి గాంధీ సినిమా వీక్షించిన కలెక్టర్ ప్రియాంక అల**

**కొత్తగూడెం, ఆగస్టు 16 – ప్రభాతవార్త:**
గాంధీ సినిమాను అన్ని పాఠశాలల విద్యార్థులు ఉచితంగా వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. బుధవారం పాల్వంచ పట్టటణంలోని వెంకటేశ్వర సినిమా థియేటర్‌లో ప్రదర్శిస్తున్న గాంధీ సినిమాను ఆమె విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు ఉత్సవాల సందర్భంగా బుధవారం నుంచి ఈనెల 24వ



తేదీ వరకు జిల్లాలోని 14 సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మాగాంధీ చలన చిత్రాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. సినిమా థియేటర్లలో ఏర్పాట్లను విద్యా, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్, మున్సిపల్ కమిషనర్లు ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని అన్నారు. జిల్లాలోని 14 థియేటర్లలో ప్రతీ రోజు 8 వేలకు పైగా విద్యార్థులు వీక్షణకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి సినిమా ప్రారంభం అవుతుందని, విద్యార్థులు క్షేమంగా తిరిగి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

ఈ నెల 20 తేదీ ప్రభుత్వ సెలవులో మినహాయించి ఈ నెల 24వ ్తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి, మద్యాహ్నం 1.30 గంటల వరు గాంధీ సినిమా ఉచిత ప్రదర్శన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సైదులు, పాల్వంచ డీటీ వినయశీల, ఎంఈవో శ్రీరాంమూర్తి పాల్గొన్నారు.

## ఈఎంఆర్ఐలో ఉద్యోగ నియామకాలు

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 – ప్రభాతవార్త:**
ఈఎంఆర్ఐ సంస్థలో ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జిరాక్సు సెట్‌ను వెంటతీసుకొని ఈ నెల 18వ తేదీన జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు. ఏఎన్ఎం, జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ లైఫ్ సైన్స్, డీ ఫార్మసీ, బీ ఫార్మసీ అర్హత కలిగి, ఎత్తు 5.4 అడుగుల ఉండాలని, వయస్సు 30 సంవత్సరాలు ఉండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేయాలని, ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు. రామవరంలోని ఎంసీహెచ్ ఆస్పత్రిలో ఇంటర్వ్యూలు జరుగుతాయని, మరింత వివరాల కోసం 9121003246 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ముగిసిన ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్స్ బదిలీల ప్రక్రియ


**- 26 మంది ఏఎసైనసలు, 42 మంది హెచ్‌సీలకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీ**
**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 16 – ప్రభాతవార్త:**



జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో పదవీకాలం ముగిసిన 26 మంది ఏఎస్సైలు, 42 మంది హెడ్ కానిస్టేబుళ్లకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా ఎస్పీ డాక్టర్ వినీత్ బదిలీ ప్రక్రియను చేపట్టినట్లు ఎస్పీ వెల్లడిం చా రు. పోలీస్ శాఖలో దీర్ఘకాలంగా సేవలం దిస్తూ ఈ బదిలీ ప్రక్రియలో పలు పోలీస్ స్టేషన్లకు స్థాన చలనం పొందిన ఏఎస్సై, హెడ్ కాని స్టేబుల్ ఆఫీసర్ల బాధ్యతగా పనిచేస్తూ పోలీ సు లకు మరింత మంచిపేరు తీసుకురావాలని కోరారు.

# యంగ్ ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు



**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**కొత్తగూడెం, ఆగస్టు 16 – ప్రభాతవార్త:**
యంగ్ ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై విస్త్రతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. బుధవారం హైదరాబాద్ ప్రధాన ఎన్నికల అధికారి కారానయలయం నుంచి అదనపు ఎన్నికల అధికారి సర్పరాజ్ అహనమద్ స్వీప్ కార్యక్రమాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటుహక్కు కల్పనకు ఫారం 6 ద్వారా నమోదు చేసేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమల్లో విధులు నిర్వహించే సిబ్బంది షిప్టు విధులు కారణంగా ఓటుహక్కు వినియోగించుకోలేక పోతున్నారని, అలాంటి వారిపై ప్రత్యేక ఫోకస్ పెడుతున్నామని అన్నారు. అన్ని కాలేజీల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహణపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అదికారి, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, ఎన్నికల సెల్ పర్యవేక్షకులు ప్రసాద్, నవీన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం సుదూర ప్రాంతాల నుండి..

**-విద్యార్థులతో కలిసి ఆనందంగా గడిపిన దుమ్ముగూడెం సీఎస్ఐ పూర్వ విద్యార్థులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తాము చిన్ననాడు పాఠాలు నేర్చుకున్న పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవాలనే ఉత్సాహంతో జీవితంలో సుదూర ప్రాంతాలలో స్థిరపడిన దుమ్ముగూడెం గ్రామానికి చెందిన సీఎస్ఐ పాఠశాల పూర్వ విద్యార్థులు మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తమ చిన్ననాటి పాఠశాలలో వేడుకల్లో పాల్గొని ఎంతో ఆనందోత్సాహాల నడుమ ఆ రోజంతా గడిపారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలకు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అనేక ప్రాంతాలలో స్థిరపడి ఉన్నారు. కాగా .. సీఎస్ఐ పాఠశాల గత కొన్ని సంవత్సరాల క్రితం పూర్తిగా శిథిలావస్థకు చేరి ఆ పాఠశాలలో చదువుకునేందుకు విద్యార్థులు నిలువ నీడ లేక అనేక బాధులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని ఆ పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్థులు నూతన పాఠశాల భవన నిర్మాణాన్ని చేపట్టి సుమారు రూ.10లక్షలు నిధులు సేకరించి ఇటీవల భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించారు. ఎంతో అభిమానంతో నిర్మించిన నూతన పాఠశాలలో విద్యార్థులతో కలిసి 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలనే ఉత్సాహంగా ఎంతో సుదూర ప్రాంతాల నుండి దుమ్ముగూడెం గ్రామానికి వచ్చి స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. నిత్యం ఎన్నో పనులతో సతమతమవుతూ జీవితం గడుపుతూ సుదూర ప్రాంతాలలో ఉండి కేవలం తాను చిన్ననాడు చదువుకున్న పాఠశాలలో వేడుకలు నిర్వహించుకోవాలనే కోరికతో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు.

**-జానిపాషా దంపతులకు సన్మానం**

సీఎస్ఐ పాఠశాల నూతన భవన నిర్మాణానికి దుమ్ముగూడెం గ్రామంలో ఉండి నిర్మాణ బాధ్యతను తీసుకున్న పూర్వ విద్యార్థి ఎం.డీ. జానిపాషా, గజలక్ష్మి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొర్రపాటి సూర్యప్రకాషరావు (రాము), కందుకూరి గణేష్, శిరసాని దుర్గారావు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి రూ.3 వేల కోట్లు

**- పాల్వంచలో వంద పడకలతో కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యశాల**
**- మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రూ.215 కోట్లు తీసుకొచ్చా**
**- అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



**కొత్తగూడెం, ఆగస్టు 16 – ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నానని, నియోజకవర్గాభివృద్ధి కోసం రూ.3 వేల కోట్లను మంజూరు చేయించానని, ఆ నిధులను వివిధ అభివృద్ధి పనుల కోసం కేటాయింపులు చేసినట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ తనపై నమ్మకంతో కొత్తగూడెం ప్రజలపై ప్రత్యేక గౌరవం అభిమానంతో తాను అడిగిన వెంటనే నిధులను కేటాయిస్తూ ప్రోత్సహిస్తున్నారని, మొన్న వారం రోజుల క్రితమే నన్ను లంచ్‌కి స్వయంగా సీఎం తన ఇంటికి ఆహ్వానించారని, ఈ లంచ్ మీటింగ్‌లో కొత్తగూడెం నియోజకవర్గంపై చర్చించడం జరిగిందన్నారు. వెంటనే పాల్వంచలో కూడా కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలను వంద పడకలతో ఏర్పాటు చేసేందుకు మంత్రి హరీష్‌రావుతో సీఎం మాట్లాడి పాల్వంచకు వెళ్లి వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించాలని ఆదేశించారని అన్నారు. సుజాతనగర్, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల్లో అంతర్గత రోడ్లు, బ్రిడ్జిలు, డ్రైన్లు కావాలని అడిగానని, వెంటనే రూ.96 కోట్లు మంజూరు చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆదేశించారన్నారు. మొర్రేడువాగుకు ఇరువైపులా ఉన్న ఇండ్లు దెబ్బతింటు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రూ.35 కోట్ల నిధులును విడదుల చేశార న్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు నిధులు తీసుకొచ్చానని, కొత్తగూడెంకు రూ.115 కోట్లు, పాల్వంచకు రూ.వంద కోట్లు తీసుకొచ్చానని, నిధులు తీసుకొచ్చి చాలా రోజు లైందని, టెండర్లు పెట్టడం ఆలస్యం అయిందని అన్నారు. సుమారు రెండు మున్సిపాలిటీల్లో 400 పనులు ఉన్నాయని, వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గం అభివృద్ధిలోనిరంతరం శ్రమిస్తున్న వివిధ విభాగాల అధికారులకు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యమంత్రిచే ప్రశంసాపత్రం అందుకున్న ఎంపీవోకు కలెక్టర్ ప్రశంసలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



77వ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో ఎంపీవోగా గోదావరి వరదల సమయంలో ప్రజలకు ఉత్తమ సేవలందించి నందుకు గాను దుమ్ము గూడెం ఇంచార్జ్ ఎంపీడీవో జీ.ముత్యాలరావుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయి ప్రశంసాపత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అందించారు. కాగా ముఖ్యమంత్రిచే ప్రశంసాపత్రం అందుకున్న దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు, బుధవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముత్యాలరావును అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎంపీవోగా ప్రశంసా పత్రం అందుకున్న ముత్యాలరావును పలువురు తోటి ఉద్యోగస్తులు, దుమ్ముగూడెం మండల అధికారులు, ప్రజాప్రతినధులు అభినందించారు.

# రోడ్లు అస్తవ్యస్తం..!

**భద్రాచలం, ప్రభాతవార్త :**

**భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్లు హాస్తవ్యస్తంగా తయారయ్యి వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. ప్రధానంగా మసీదు, పాతమార్కెట్, సూపర్‌బజార్ రోడ్లు, యూ.బి రోడ్డు, టెంపుల్ రోడ్డు, ఐటిడిఏ రోడ్డు వంటి పట్టణంలోని ప్రధాన రహదారులు శిథిలావస్థకు చేరి వాహనదారులకు ప్రాణసంకటంగా మారాయి. ముఖ్యంగా ఇటీవల భద్రాచలం పట్టణంలో భారీస్థాయిలో నిర్వహిస్తున్న నూతన గృహాలు, వ్యాపార భవనాలకు అవసరమగు అండర్‌గ్రౌండ్ పైపులైన్ల నిర్మాణాల్లో రహదారులను తవ్వి పైపులైన్లు వేసి వాటిపై తూ .. తూ .. మంత్రంగా మట్టి పోసి వదిలేస్తున్నారు. మరికొంతమంది వారి వ్యాపార కార్యకలాపాలకు అనుకూలంగా ఉండేటట్లుగా రోడ్లను మలుచుకుంటున్నారు.**



**-ప్రమాదాల భారిన ద్విచక్రవాహనదారులు**
**-విధులను మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బంది**
**-రోడ్ల మరమ్మతులకు ముందుకు రాని గుత్తేదారులు : కార్యదర్శి**

పట్టణంలో ప్రధానంగా సిమెంట్ రోడ్లను నిర్మించి అనేక సంవత్సరాలు కావస్తున్నా .. వాటికి సంబంధించి ఎర్త్ వర్కులు చేయకపోవడంతో సిమెంట్ రోడ్డు నిర్మాణంలో రోడ్డుకు, రోడ్డుకు మధ్య జాయింట్లు పెరిగి పెద్ద పెద్ద కాల్వలుగా తయారై వాహనాలు పూర్తిగా ఆ కాలువలోకి దిగి పోతున్నాయి. దీనితో ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు. అదేవిధంగా అనేకచోట్ల నాసిరకపు నిర్మాణాల వలన రోడ్లు పెద్ద పెద్ద గుంతలమయంగా మారాయి. మిషన్ భగీరథ పైపుల నిర్మాణాల సమయంలో రోడ్లను తవ్వి పైపులైన్లను వేయడం జరిగింది. కానీ అట్టి తవ్వకాలను కాంక్రీట్‌తో పూడ్చకుండా తాత్కాలికంగా మట్టితో పూడ్చడంతో రోడ్లతో పాటు డ్రైనేజీలు కూడా ధ్వంసం అయ్యి కొద్ది పాటి వర్షం పడిందంటే డ్రైనేజీ వాటర్ రోడ్లపై పారుతూ దుర్వాసనలను వెదజల్లుతున్నాయి. ఇంత జరుగుతున్నా పంచాయతీ సిబ్బంది ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు నిర్వహణ కార్యక్రమాలు తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు.

**-విధులను మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బంది**

గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఇండ్లు నిర్మించాలంటే గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలి. అదేవిధంగా పంచాయతీ రోడ్లను కట్ చేసి పైపులైన్లను ఏర్పాటు చేసుకోవాలంటే పంచాయతీకి దరఖాస్తు చేసుకుని పంచాయతీ నిబంధనల ప్రకారం కార్యదర్శి అనుమతితో అట్టి పనులు నిర్వహించాలి. అవసరమైన చోట రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయమని గ్రామ పంచాయతీ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. కానీ భద్రాచలం గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యపు ధోరణి వలన ఇంటి నిర్మాణం కొరకు కానీ, రోడ్లు కటింగ్‌ల విషయంలో కానీ, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం విషయంలో కానీ, రోడ్లపై మెటల్, ఇసుక, ఇటుక వంటి మెటీరియల్ స్టాక్ చేయడం విషయంలో కానీ ఇటీవల నూతన నిర్మాణదారులు పంచాయతీ అధికారులు అనుమతి తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వాళ్ళ ఇండ్ల ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వలన అనేకమంది వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. పైపులైన్ల కోసం మిషన్ భగీరథ, గృహ నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా రోడ్లను డ్రైనేజీలను తవ్వడం వలన అంతంత మాత్రంగా ఉన్న రోడ్లు మొత్తం ధ్వంసం అవుతున్నాయి. అదేవిధంగా నూతన నిర్మాణాలు సమయంలో నిర్మాణాలకు అవసరం అయిన మెటీరియల్ నిల్వ ఉంచడానికి ప్రత్యేక ప్రదేశాన్ని ఏర్పాటు చేసుకోకుండా రోడ్లపైనే దిగుబడి చేసి నిర్మాణం పూర్తి అయ్యే వరకు రోడ్లను ఆక్రమిస్తున్నా పంచాయతీ అధికారులు కానీ, ట్రాఫిక్ పోలీసులు కానీ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.



**-రోడ్ల మరమ్మత్తులకు ముందుకు రాని గుత్తేదారులు .. కార్యదర్శి**

పంచాయతీ పరిధిలోని ఇంటర్నల్ రోడ్ల మరమ్మత్తులపై స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును ప్రభాతవార్త వివరణ కోరగా ... భద్రాచలం పట్టణ వ్యాప్తంగా చాలా రోడ్లలో ఇటువంటి పరిస్థితి ఉండడం తన దృష్టికి వచ్చిందని ఇట్టి రోడ్లకు ఎర్త్ వర్కులు చేయించడానికి ఎంతోమంది గుత్తేదారులను పిలిచినా స్పందించడం లేదని తెలియజేశారు. అతి త్వరలో పట్టణంలోని ప్రతి రోడ్డుపై ఉన్న గుంతలను, జాయింట్లను పూడ్చడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా రోడ్లను ఆక్రమించి నిర్మాణపు మెటీరియల్ నిల్వ ఉంచినా, ఎటువంటి అనుమతులు తీసుకోకుండా రోడ్లను తవ్వినా, ఎవ్వరు ఇష్టం వచ్చినట్లు వారు తమకు నచ్చిన చోట్ల స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసినా పంచాయతీ నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.



# పిల్లలకు ట్రంక్ పెట్టెలేవీ... బెడ్స్ ఇంకా ఇవ్వలేదా..?

**- మీ పిల్లలను, మీ ఇంటిని ఇలాగే అపరిశుభ్రంగా ఉంచుతారా.?**
**- హాస్టల్ అపరిశుభ్రంపై ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం**
**- ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక**





**పాల్వంచ, ఆగస్టు 16 – ప్రభాతవార్త:**

"మీ పిల్లలను, మీ ఇంటిని మీరు ఇలాగే అపరిశుభ్రంగా ఉంచుతారా... పిల్లలకు ట్రంక్ పెట్టెలు ఇవ్వలేదు... బెడ్స్ ఇవ్వలేదు... హాస్టల్ ఇంత అపరిశుభ్రంగా ఉంటే సిబ్బంది ఏం చేస్తున్నారు... అసలు డ్యూటీలు చేస్తున్నారా... సంతకాలు చేసి వెళ్లిపోతున్నారా... ఇలా ఉంటే పిల్లలు ఏ విధంగా చదువుకుంటారు..." అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులపై ఆగ్రహావ్యక్తం చేశారు. బుధవారం పాల్వంచ మండలం అంబేద్కర్ సెంటర్‌లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని, విద్యార్థుల రూములను పరిశీలించారు. విద్యార్థులతో ఎలాంటి ఆహారం పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా అని వంటగదిని పరిశీలించారు. రూములకు వైట్‌వాష్ లేదు... ఎక్కడి బూజు అక్కడే ఉన్నాయి... వంట గదిలో అపరిశుభ్రత ఉంది... అక్కడే వంట సామాగ్రి, పక్కనే చెత్త ఉంది... ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పాచ్ వర్కులున్నాయి ఏంటి ఈ దుస్థితి అని ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారికి తక్షణమే ఫోన్ చేసి విద్యార్థులకు ఏం సామాన్లు ఇస్తున్నారు.. తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. రిజిష్టర్‌లో నమోదు ప్రకారం విద్యార్థులు ఇక్కడ లేరని, ఎందుకు వ్యత్యాసం వస్తుందని వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషోర్ అనే 8వ తరగతి విద్యార్థిని ఎందుకు బడికి వెళ్లలేదని అడిగి తెలుసుకున్నారు. జ్వరం వస్తున్న కారణంగా వెళ్లలేకపోయానని విద్యార్థి తెలుపగా ఎన్ని రోజుల నుంచి జ్వరం వస్తుందని, ఆస్పత్రిలో చూపించారా లేదా మందులు వేసుకున్నావా లేదా అని అడిగారు. ఇవ్వకపోతే తనకు చెప్పాలని, పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటానని విద్యార్థికి సూచించారు. వ్యాధులు ప్రబలే కాలమని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు క్రమం తప్పక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. హాస్టల్ నిర్వహణ తీరు అస్సలు బాలేదని, ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్ అని మళ్లీ తాను పరిశీలనకు వస్తానని, మార్పు కనబడకుంటే చర్యలు తీసుకుంటామని వార్డెన్‌ను హెచ్చరించారు. ఎక్కడి నుంచి వస్తారు... ఎందుకు స్థానికంగా ఉండటం లేదు... ఎవరొచ్చినా వార్డెన్ అందుబాటులో ఉండరట అంటూ వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైట్‌వాట్ వేయించినట్లు చెప్పున్నారు కానీ ఎక్కడ వేసిన దాఖలాలు లేవని ప్రశ్నించారు. బయట వేయించామని చెప్పగా బయట వేస్తే ఏం లాభం విద్యార్థులుండే గదులకు వేయించాలని ఆదేశించారు. ఆమె వెంట నాయబ్ తహసీల్దార్ వినయశీల ఉన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

సాయి నగర్ వాసవి క్లబ్ తరపున 77వ స్వాతంత్ర్య వేడుకలు కోశాధికారి బిజ్జల విశ్వనాథ్ ఇంటివద్ద చాలా బాగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కడవెండి శ్రీనివాస్ పాల్గొని క్లబ్ అధ్యక్షులు ఓంకార్‌తో పతకావిష్కరణ చేయించారు. ఈ కార్యక్రమానికి పూర్తి ఆర్థిక సహాయం క్లబ్ సభ్యులు రంగా వీరభద్రం అందించారు. ఈ కార్యక్రమంలో గన్నవరపు శేషు కుమార్ ఆర్థిక సహాయంతో ఒక పేద ఆర్యవైశ్య కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. సింగవరపు అప్పారావు అదే వైశ్య కుటుంబానికి నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ ఓంకార్, సెక్రటరీ ఫణిరాజ్‌కుమార్, విశ్వనాథం, దేవకీ శ్రీనివాస్; చైర్మన్ మాశెట్టి తిరుమలరావు, క్లబ్ ఆఫీసర్ కె.శ్రీనివాస్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ దోకూపర్తి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలంలో కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

**-ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించిన వైద్యశాఖ సిబ్బంది**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మం డలంలోని దుమ్ము గూడెం, పర్ణశాల పీహెచ్ సీల పరిధిలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ సి బ్బంది కు ష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వేను నిర్వహించారు. దుమ్ము గూడెం,పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, డా.రేణుకారెడ్డిల ఆధ్వర్యంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శరీరం మీద స్పర్శలేని రాగి రంగు, లేక లేత గోధుమ రంగు మచ్చలను గుర్తించి నమోదు చేస్తామని, వైద్యాధికారితో వ్యాధి నిర్ధారణ చేయించి ఉచితంగా చికిత్సలు అందిస్తామని సిబ్బంది ప్రజలకు తెలిపారు. 16వ తేదీ నుండి 31వ తేదీ వరకు కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక దశలోనే కుష్టువ్యాధిని గుర్తించినట్లు అయితే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని ప్రజలకు అవగాహన కల్పించారు.

# మానుకోటకు ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరుపై హర్షం

## -సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ప్రజాప్రతినిధులు-మానుకోటలో భారీ బైక్‌ర్యాలీ

మహబూబాబాద్, ఆగస్టు16, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకు ఇటీవల హార్టీకల్చర్ డిగ్రీకళాశాల మంజూరు, ఇప్పుడు జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడంతో బుధవారం మమబూబాబాద్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం నుండి నెహ్రూసెంటర్ వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఎం కేసీఆర్ చిత్రపటానికి మంత్రి సత్యవతిరాథోడ్, జెడ్పీచైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఎంపి మాలోతుకవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డిలు గజమాల వేసి పాలాభిషేకం చేశారు. బాణాసంచా పెల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాపై సిఎం కేసీఆర్‌కే ప్రత్యేక ప్రేమ ఉందని ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసి మానుకోటను విద్యాహబ్‌గా మారుస్తున్నారని అన్నారు. కళాశాలలో ఈ యేడాదే ఐదు కోర్సులలో 60మంది చొప్పున మొత్తం 300మందికి అవకాశం కల్పిస్తూ అడ్మిషన్‌లను ప్రారంభించకోవడం సంతోషకరం అన్నారు.



నూతన ట్రైబల్‌వెల్ఫేర్ గురుకులాన్ని ప్రారంభించుకున్నామని దానికి అనుబంధంగా ఎంబిఏ కోర్సును వారంరోజుల్లో తీసుకోస్తానన్నారు. జిల్లాలో 500కోట్లతో మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతంలోని విద్యార్థులకు ఎంతోమంది చదువులకు దూరమయ్యారన్నారు. లాంటి పరిస్థితులకు స్వస్తిచెప్పి మానుకోటను జిల్లాగా చేసి విద్యాకేంద్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గతంలో జిల్లా విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని ఇప్పుడు జిల్లాలోనే ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. సిఎం



కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది నాయకులు బిఆర్‌ఎస్ పై బురద చల్లె ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలు ఎవరు సహించరన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ చేస్తూ రైతులకు అండగా నిలిచారన్నారు. జిల్లాలో 300పడకల ఆసుపత్రిలో ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు. మానుకోటకు ఇన్ని చేసిన సిఎం కేసీఆర్‌కు జిల్లా ప్రజలు రాబోయేఎన్నికల్లో అండగా ఉండి రుణం తీర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, జెడ్పీటిసిలు, ఎంపిటిసిలు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేలిముద్ర విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలి

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులు లేబర్‌కార్డు పొందాలంటే ఆన్‌లైన్ విధానంలో వేలిముద్ర వేయాలనే నిబంధనను తొలగించి పాత విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికసంఘం ఐఎఫ్‌టియు అనుబంధం రాష్ట్ర అధ్యక్షుడు గంటా నాగయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. లేబర్‌కార్డులో వేలిముద్ర నిబంధనతో అనేకమంది కార్మికులు కొత్తకార్డులు పొందలేకపోతున్నారని అన్నారు. అధికారుల అనాలోచిత చర్యలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఇతర పథకాలకు మళ్లీస్తున్నారని ఇది కార్మిక వ్యతిరేక చర్య అని అన్నారు. రాష్ట్రంలో అనేక క్లైయిలు పెండింగ్‌లో ఉన్నాయని వాటికి నిధులు విడుదల చేయకుండా సాకులు చెబుతున్నారని విమర్శించారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా 60సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు రూ.3వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. సంక్షేమ బోర్డును ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పుటకు కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల



29న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామని దీనికి కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామల్ల నవీన్, జబ్బార్, లక్ష్మయ్య, మధు, శ్రీను, ఇంజా శ్రీనివాస్, తిరుపతి, వీరస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమానికి పిఆర్‌టియు కృషి

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

పిఆర్‌టియు ఎల్లప్పుడు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషిచేస్తుందని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. బుధవారం మండలశాఖ ఆధ్వర్యంలో పిఆర్‌టియు సభ్యత్వ నమోదులో భాగంగా పలు పాఠశాలల్లో సభ్యత్వాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిఆర్సీ కమిటీ వేయించి హెల్త్‌కార్డులు ఇప్పిస్తామన్నారు. ఐఆర్ ఇప్పించే విధంగా రాష్ట్రశాఖ కృషిచేస్తుందని, బదిలీల విషయంలో కోర్టు కేసులు ఉన్నందున కొంత జాప్యం జరిగినా



తప్పకుండా బదిలీలు జరుగుతాయని ప్రమోషన్లు కూడా ఇప్పించే బాధ్యత పిఆర్‌టియుదే అన్నారు. 2003డిఎస్సి ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానంపై జీవో త్వరలో వస్తుందని అదేవిధంగా సిపిఎస్ రద్దుకై కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య రామోజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమరావతి, హల్యనాయక్, కోట కనకయ్య, శ్యామలాదేవి, ఎం.రమేష్, సుజాత, అశోక్, సత్యనారాయణరెడ్డి, నాగేందర్‌రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిసి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త

తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం నూతన కమిటీని బుధవారం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మహబూబాబాద్ మండల కన్వీనర్‌గా వి.ఎం.డి రఫీక్, కో కన్వీనర్‌గా మేకల కుమార్, మహిళ కన్వీనర్‌గా గంగరబోయిన మంజుభార్గవి, అసోసియేట్ కన్వీనర్‌గా తెలుకుంట్ల సునితలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా





కన్వీనర్ దొంతోజు ఓంకార్, కోకన్వీనర్ గునిగంటి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. సంఘాన్ని బలోపేతం చేయడానికి అన్ని ప్రభుత్వ శాఖలలో బిసి ఉద్యోగులు సంఘటితం కావాలని, బిసి ఉద్యోగులకు పదోన్నతులు, రిజర్వేషన్‌లు కల్పించాలని, క్రిమిలేయర్‌ను వెంటనే రద్దుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవునూరి రవి, సుజాత, వెంకన్న, సోమేశ్వర్, విద్యాసాగర్, అశోక్, శ్రీనివాస్, రామారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# మంచినీటి కోసం తన్లాట



మరిపెడ, ఆగస్టు16, ప్రభాతవార్త

బుక్కెడు త్రాగునీటి కోసం తన్లాట పడుతూ రోడ్డుపై ఖాళీ బిందెలతో మహిళలు ధర్నాకు దిగిన సంఘటన మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీరామవిలాస్ సమీప బజారులో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక మహిళలు తెలిపిన వివరాల ప్రకారం.. గత వారం రోజుల నుండి మా వీదికి త్రాగునీరు రావడంలేదని దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. మిషన్ భగీరథ నీరు ఒకరోజు విడిచి ఒకరోజు వచ్చేవి అవికూడా వారం రోజుల నుండి రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రాగునీరు లేక దూర ప్రాంతాల నుండి నీరు తెచ్చుకొని జీవనం కొనసాగిస్తున్నామన్నారు. అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినా స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత వాటర్‌మెన్‌కు ఫోన్‌చేయగా బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్రాగునీటి సమస్యను తీర్చాలని మహిళలు కోరుతున్నారు. లేనిపక్షంలో మున్సిపాలిటి కార్యాలయాన్ని ఖాళీ బిందెలతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఇస్లావత్ సునిత, గుగులోతు కమల, శారద, రాజేశ్వరి, సుమిత్ర, నిర్మల, స్వరూప, సునిత, పద్మ, వినోద, వీరమ్మ, గోరి పాల్గొన్నారు.

# అనాధ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలి



మరిపెడ, ఆగస్టు16, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని బిఎస్‌పి డోర్నకల్ నియోజకవర్గ మహిళ కన్వీనర్ పార్వతిరమేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గాలివారిగూడెం గ్రామానికి చెందిన ఉమ, ఉపేందర్ దంపతులు అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన లోహిత, జాహ్నవి, అశ్విన్‌లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రెండేళ్ల క్రితం ఎడెల్లి ఉమ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ వికటించి మృతిచెందగా ఆమె భర్తకు డబుల్‌బెడ్‌రూం,ఐదు ఎకరాల సాగుభూమి, ఉద్యోగం ఇస్తామని నాయకులు మాటిచ్చి మోసం చేయడంతో ఉపేందర్ మానసిక క్షోభతో ఆర్థిక ఇబ్బందులు భరించలేక మృతిచెందారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఖిల్, ప్రవీణ్, సతీష్, గోపాల్, వెంకన్న పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు16, ప్రభాతవార్త



సెకండ్ ఏఎన్‌ఎంలను తక్షణమే రెగ్యులర్ చేయాలని ఏఎన్‌ఎంలు దార్ల జ్యోతి, అశ్విని, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్‌లు డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్దారు కార్యాలయం ఎదురుగా సెకండ్ ఏఎన్‌ఎంలు నిరవధిక సమ్మె చేపట్టారు.. గత 15సంవత్సరాలుగా ఏఎంఎంలు విదులు నిర్వహిస్తూ శ్రమదోపిడికి గురవుతున్నామన్నారు. సమాన పనికి సమానవేతనం అమలు చేయాలన్నారు. సమ్మె నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం ఆలోచించకపోతే తగిన గుణపాఠం అనుభవించక తప్పదన్నారు. సెకండ్ ఏఎన్‌ఎంలను తక్షణమే రెగ్యులర్ చేయకపోతే పోరాటా లను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, నసిమా, కవిత, యాకమ్మ, రాములమ్మ, సునిత, పార్వతి, స్నేహలత, విజయ, జ్యోతి, అరుణ, చింతకుంట్ల వెంకన్న, మంద శంకర్, వెలుగుశ్రావణ్ పాల్గొన్నారు.

# దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న : ఎస్పై క్రాంతి కిరణ్

నెల్లికుదురు, ఆగష్టు 16, ప్రభాతవార్త

అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనదని,ఏది లోపించిన బ్రతుకగలం కానీ అహారం లోపిస్తే బ్రతకలేం అందుకే దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న అని స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని జడ్పీఎచ్ఎస్ పాఠశాల అవరణలో రాందేవ్ జ్యూవెల్లర్స్ ఆధ్వర్యంలో జడ్పీఎచ్ఎస్,కస్తూర్బా,యుపిఎస్,ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు సుమారు వెయ్యి మందికి భోజనం ఏర్పాటు చేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించగా,స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డితో కలిసి ఎస్సై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మనిషి ఆశకు అంతులేదు,ఎందుకంటు ఏది దానమిచ్చినా ఇంకా ఇంకా కావాలనిపిస్తుందన్నారు. కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్న వారు ఇంకచాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారన్నారు.అందుకే



అన్నిదానాలలో కన్న అన్నదానం మిన్న అన్నారు.ఆకలిగొని ఉన్నవారికి అన్నదానం చేయలేకపోయినా అన్నం పెట్టె ఇంటినైనా చూపించాలని పెద్దలు ఇప్పటికి చెప్తుంటారన్నారు. నేడు విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం ఏర్పాటుచేసి,చిన్నారులకు అన్నదానం చేయాలను సంకల్పం నిర్వహాకులు రావడం హర్షింపతగ్గ విషయమని, నిర్వాహాకులను అభినందించారు.అంతకు ముందు కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విచ్చేని ఎస్సై,సర్పంచ్‌తోపాటు పలువురికి శాలువాలు కప్పి నిర్వాహాకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహాకులు తరుణ్ రామ్,కేవాల్ సింగ్,ఫిరోజ్,తరుణ్ లాల్ చౌదరి, చేతన్ రామ్ ఫిరోజ్, కళ్యాణ్ సింగ్ ఫిరోజ్, ధర్మారం చౌదరి మగారం పటేల్, బిజేపి మండల అధ్యక్షులు చందు రాజుతోపాటు వివిద పాఠశాల అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు చిరునామ వాజ్‌పేయి

తొర్రూరు రూరల్, ఆగస్టు16, ప్రభాతవార్త



విలువలతో కూడిన రాజకీయాలకు చిరునామగా వాజ్‌జేయి చరిత్రలో నిలిచిపోయారని బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ అన్నారు. బుధవారం మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమయ్య మాట్లాడుతూ.. ప్రధానమంత్రిలాంటి అత్యున్నత పదవిలో ఉండి కూడా కనీసం సొంత ఇల్లుకూడా లేనటువంటి నిఖార్సయిన రాజకీయ నాయకుడు అటల్ బిహారి వాజ్‌పేయి అని అన్నారు. భారత ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో అభివృద్ధిని పరుగులు పెట్టించారన్నారు. గ్రామీణ ప్రాంతంలో సడక్‌యెజన పేరుతో రహదారుల నిర్మాణం చేపట్టి సుపరిపాలన అందించారన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాంమోహన్‌రెడ్డి, జలగం వెంకన్న, పైండ్ల రాజేష్, విజయ్‌కుమార్, నవీన్, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటనియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా సర్ధార్ నియామకం

### -ఎమ్మెల్యే పోదెంను సత్కరించిన సర్ధార్

ములకలపల్లి, ఆగస్టు 16ప్రభాతవార్త :



అశ్వారావు పేట నియోజకవర్గ మైనార్టీ కాంగ్రెస్ ప్రధాన కార్యద ర్శిగా ములకలపల్లికి చెందిన సయ్యద్ సర్ధార్‌ను ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాల మేరకు ఆ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ ఖాన్ నియమించారు. ఈ మేరకు బుధవారం భద్రాచలంలో పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి సత్కరించి తనకు సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర ప్రచార కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు సోహెల్, జిల్లా అధ్యక్షులు మహ్మద్‌ఖాన్, అశ్వారావుపేట సీనియర్ నాయకులు జారె ఆదినారాయణ, జడ్పీటీసీ సున్నం నాగమణి, పార్టీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి పార్టీ అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, భద్రాచలం పట్టణ అధ్యక్షులు సరెళ్ల నరేష్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ బాలాజీ, సత్తుపల్లి నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు సందీప్‌గౌడ్ పాల్గొన్నారు.

## భోనమెత్తిన డాక్టర్ సీతామహాలక్ష్మి

### బ్రాహ్మణకొత్తపెల్లిలో ఘనంగా భోనాల పండుగ

నెల్లికుదురు, ఆగష్టు 16, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో బుధవారం ముత్యాలమ్మ తల్లికి భోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.గ్రామంలో నిర్వహించిన భోనాల పండుగకు ముఖ్య అతిధిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహలక్ష్మి పాల్గొని ప్రత్యేక అలంకరించిన భోనాన్ని ఎత్తుకుని గ్రామ ప్రజలతో కలిసి నడుస్తూ ముత్యాలమ్మ తల్లికి భోనాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....పంచభూతాలు అనగా గాలి,నీరు,అగ్ని,భూమి,అకాశము కారణంగానే ఈ ప్రపంచం ఎర్పడిందని,అందుకని



పంచభూతాలకు ప్రతీకగా గ్రామ దేవతలకు పండుగలు జరుపుకోవడం అచారంగా వస్తుందన్నారు.గ్రామాన్ని కాపాడుకోవడంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి మహిమ చాల గొప్పదన్నారు.గ్రామస్తులను చల్లగా చూస్తు,అంటు వ్యాదుల నుండి రక్షిస్తూ, పాడిపంటలను కాపాడుతూ తల్లి అని ముత్యాలమ్మ తల్లిని కోరుకున్నట్లు తెలిపారు.కాగ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి గ్రామంలో భోనాల పండుగ కార్యక్రమంలో ప్రజలతో మమేకమై భోనం ఎత్తుకోవడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత కుంట్ల యాకన్న, ఉప సర్పంచ్ చిర్ర యాకాంతం,వారు సభ్యులు కారం ప్రశాంత్,బిఅర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బొల్లు మురళి,యాదవ సంఘం మండల అధ్యక్షులు లింగమూర్తి గ్రామ ప్రజలు,యువకులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఫర్టీలైజర్సు షాపుల మండల అధ్యక్షునిగా రవీందర్

నర్సింహులపేట, ఆగష్టు 16, ప్రభాతవార్త



మండల ఫర్టీలైజర్సు( ఎరువులు,పురుగు మందుల) షాపుల మండల అధ్యక్షునిగా మంచినీళ్ళ రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షులుగా గాడుదుల మదు, ప్రదాన కార్యదర్శిగా గోపగాని యాకయ్య,కోశాధికారిగా వేముల నర్సింహారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఇట్టి నరేందర్ రెడ్డి,ఎలేందర్ రెడ్డి, భూక్య రమేష్, బాదావత్ మున్యా, సురేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎస్సీసెల్ మండల అధ్యక్షునిగా యాకయ్య

నెల్లికుదురు, ఆగష్టు 16, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన జెల్ల యాకయ్యను నియామకం చేసినట్లు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రజినికాంత్ ఓ ప్రకనటలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డిసిసి అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందచేశామన్నారు.రాబోవు రోజుల్లో పార్టీని పాలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, పెరుమాండ్ల మల్లేషం, ఇట్టి దేవేందర్ రెడ్డి, పిడుగు రాము, సింగారపు సుధాకర్, బాస్కర్ నాయక్, శ్రీనివాస్, భాస్కర్, శ్రీకాంత్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్యాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

తొర్రూరు రూరల్, ఆగస్టు16, ప్రభాతవార్త

పాలకుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దివంగత నేత దుగ్యాల శ్రీనివాసరావు జయంతి సందర్భంగా బుధవారం దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రామసహాయం కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. దుగ్యాల ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అన్ని సామాజిక వర్గాలకు, కార్యకర్తలకు అండగా ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారన్నారు. ఆయన బౌతికంగా మన మద్య లేకపోయిన ఆయన చేసిన సేవలు నియోజకవర్గానికి ఎంతగానో దొహదపడ్డాయన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు వెల్తూరి మల్లేశం, లక్ష్మణ్, శ్రీను, రాజు, కిరణ్, వేణు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# గౌడ కులస్తులకూ బీసీ బంధు అమలు చేయాలి

**గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని గౌడ కుటుంబాలకు కూడా ప్రభుత్వం బిసి బంధు అమలు చేయాలని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేసారు. కౌండిన్య గోపా పొదుపు సంఘం ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈమేరకు స్థానిక గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని గౌడ కులస్థులు రాజ్యాధి కారం కొరకు ఉద్యమించాలన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో నివసించే గౌడ కుటుంబాలకు ఫించను ఇవ్వాలని, వృత్తి పనిలో భాగంగా ప్రమాద వశాత్తు తాటిచెట్లపై నుండి తీవ్రంగా గాయపడ్డ వారికి ప్రభుత్వ నష్టపరిహారం ఇచ్చే విధంగా తమ సంఘమ కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా, మండల నాయకులు సమ్మెట సుధాకర్, బెల్లంకొండ శ్రీనివాస్, కంకటి



ముక్తేశ్వర్, గోపగాని మహేందర్, సర్వాయి పాపన్నగౌడ్ గీతకార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కామగాని యాదిగిరి, కన్న వెంకటేశ్వర్లు, సమ్మెట సాంబయ్య, జున్నూరు కుమార స్వామి, మేర్గు మల్లయ్య, తండ శ్రీహరి, యాకాంబ్రం, సాయిబాబా పాల్గొన్నారు.




## 60 బస్తాల నల్లబెల్లం పట్టివేత



**కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

కేసముద్రం పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 60 బస్తాల నల్లబెల్లంను బేరువాడ క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు ఎస్ఐ కోగిల తిరుపతి తెలిపారు. నల్లబెల్లం రవాణా అవతున్నట్లు అందిన సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేయగా ఒక డిసిఎం వ్యాన్‌లో తరలిస్తున్న 60 బస్తాల నల్లబెల్లం, 2 బస్తాల పటిక, 10 లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేయగా ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని, మరో ఇద్దరు ఫరారీలో ఉన్నారని తెలిపారు. పట్టుకున్న బెల్లం, పటిక, గుడుంబా విలువ రూ. 3లక్షలు ఉంటుందని తెలిపారు. కాగా భారీగా నల్లబెల్లం పట్టుకున్న ఎస్ఐని, సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అభినందించారు. అక్రమ వ్యాపారాలు నిర్వహించే వారిపై పిడి యాక్టు అమలు చేస్తామన్నారు.

## కోమట్లగూడెంలో సర్వాయి పాపన్న జయంతి



**గంగారం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని కోమట్ల గూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. గోపా మండల అధ్యక్షుడు కూనూరి అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపా జిల్లా అధ్యక్షుడు కూర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల హక్కుల సాధన కోంస పాపన్నగౌడ్ స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు బెల్లంకొండ శ్రీనివాస్, కంకటి ముక్తేశ్వర్, బుర్ర గోవర్ధన్, ఉమ్మగాని శ్రీను, తల్లా అశోక్, పల్లె సరేష్, గిరిగని రవి, గుండగాని శ్రీను, తల్లా కొమురయ్య, పల్లె వెంకటయ్య, రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్ అందజేసిన పోలీసులు



**గంగారం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని దుబ్బ గూడెం యువ కులకు గంగారం పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ అందజేసారు. గూడూరు సిఐ ఫణిధర్, కొత్తగూడ, గంగారం ఎస్ఐలు నగేష్, దిలీప్‌లు బుధవారం మండలంలోని కామారం, పోనుగోండ్ల, దుబ్బగూడెం గ్రామాలను సందర్శించారు. ఏజెన్సీ వాసులకు పోలీసుల సేవలను మరింత చేరువకు చేయాలనే లక్ష్యంతో గ్రామాలను సందర్శించినట్లు సిఐ ఫణిధర్ అన్నారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం దిశగా తమ వంతు కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్టయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మూత పడిన ఎమ్మార్సీ కార్యాలయం

**గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

గూడూరు విద్యా వనరుల కేంద్రం కార్యాలయంలో సమగ్ర శిక్ష అభియాన్‌లోని అన్ని విభాగాల్లో పని చేస్తున్న సిబ్బంది తమ డిమాండ్ల సాధన కోసం బుధవారం హైదరాబాద్‌లోని స్టేట్ డైరెక్టరేట్ కార్యాలయ ముట్టడికి తరలి వెళ్లడంతో కార్యాలయం ఆరోజు మూతపడింది. యూనియన్ పిలుపు మేరకు బుధవారం ఛలో ఎస్‌పిడి ఆఫీస్ కార్యక్రమానికి తరలివెళ్లినట్లు సిఆర్‌పి శోభన్‌రెడ్డి తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఇన్సూరెన్సు, ఎక్స్ గ్రేషియా వర్తింపజేయాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలన్న డిమాండ్లతో బుధవారం నాటి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

## అర్హులైన వారందరికీ ఆర్థిక సాయం అందించాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

రాథోడ్ బాపురావు ఆదేశానుసారంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బీసీ కులవృత్తులకు ఆర్థిక సాయం అర్హులైన అందరికీ అందించాలని తలమడుగు మండల ఎంపీడీఓ రమాకాంత్ తలమడుగు బీఆర్ఎస్ శాఖ తరపున వినతి పత్రం అందజేశారు. తలమడుగు మండలంలోని 28 గ్రామ పంచాయతీలోని బీసీ కులవృత్తుల వారి లిస్ట్ రెండో విడత భాగంగా అర్హులైన లబ్దిదారుల వివరాలను బీసీ కార్పొరేషన్ ఈడీకి అందించాలని ఎంపీడీఓను కోరారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, జిల్లా నాయకులు కాంటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, దేవాపూర్ సర్పంచ్ అబ్దుల్లా, లచ్చంపూర్ సర్పంచన రాజేశ్వర్, దూస సంతోష్ శాస్త్రి పాల్గొన్నారు.

## ఎస్ఐను సన్మానించిన ప్రధాన్ సమాజ్ నాయకులు

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

ప్రజల పట్ల ఫ్రెండ్లి పోలీస్ అనే పదానికి న్యాయం చేస్తూ విధి నిర్వహణలో అన్ని వర్గాలతో స్నేహభావంగా ఉంటూ వీధులు నిర్వహిస్తున్న ఇంద్రవెల్లి ఎస్ఐ డి సునీల్‌కు ఉత్తమ పురస్కార అవార్డు రావడం చాలా గర్వకారణమని ప్రధాన్ సమాజ్ మండల అధ్యక్షులు గెడం భారత్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రధాన్ సంఘం నాయకులు కలిసి ఎస్ఐకి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. స్నేహభావంగా పలకరిస్తూ మండల కేంద్రంలో మంచి పేరు సంపాదించుకున్న ఎస్సై డి సునీల్‌కు ఉత్తమ పురస్కార అవార్డు రావడం మండలానికి గర్వించేదగ్గ విషయమనాన్నరు. ఇంకా మరెనో అవార్డులు పొందుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధాన్ సమాజ్ తరుపున మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ గెడం ఉమేశ్, ఉట్నూర్ డివిజన్ సంస్కృతి కార్యదర్శి గెడం మహేశ్, కనక రజనీకాంత్, సోయం మురహరి, మెస్రం శేఖర్, మెస్రం సాయిరాం, గెడం ప్రవీణ్, ప్రసాద్ రమేశ్ పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌కు నేషనల్ హైవే అందించిన ఘనత అటల్ బిహారీ వాజ్‌పేయిది

### -బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

స్వర్గీయ అటల్ బిహార్ వాజపేయి వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఆదిలాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడారు. మాజీ భారత ప్రధాని భారతీయ జనతా పార్టీని ఎందరో మంది నాయకులను గాడిన పెట్టిన నాయకుడు దేశానికి వన్నె తెచ్చిన నాయకుడు అటల్ బిహార్ వాజపేయ్ అన్నారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్‌రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో బోనాల సందడి



**గంగారం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ముత్యాలమ్మతల్లి బోనాల వేడుకలను జరపుకున్నారు. మండలంలోని కోమట్లగూడెం, జంగాలపల్లి, పెద్దఎల్లాపురం గ్రామాలల్లో శ్రావణ మాస బోనాల పండుగ సందడి చేసింది. ఆయా గ్రామాల్లోని ముత్యాలమ్మ తల్లి ఆలయాల వద్ద తల్లులకు బోనాలు సమర్పించేందుకు డప్పుచప్పుళ్లు, పూనకాల నడుమ మహిళలు బోనాలను నెత్తిన ధరించి ఊరేగింపుగా తరలివెళ్లారు, బోనాల పండుగ నిర్వహణకు సంబంధించి ఆయా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేసారు.

## విద్యుద్ఘాతంతో యువకుడు మృతి



**గంగారం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

విద్యుద్ఘాతానికి గురై యువకుడు మృతి చెందిన విశాద సంఘటన మండలంలోని కొడిశలమిట్ట గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఈసాల రమేష్ తన పొల ం వద్ద మోటారు. ఫ్యూజులు సరిచేసే క్రమంలో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. రాకేష్ మృతితో గ్రామంలో విశాద ఛాయలు అలముకున్నాయి.

# కొండాయి వరదల్లో మరణించిన వారికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా

## డిడిఆర్ఎఫ్ సేవలు అభినందనీయం

## సహాయక చర్యల్లో అద్భుతంగా పనిచేసిన కలెక్టర్, ఎస్పీ

## స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** జులై నెలాఖరులో కురిసిన వర్షాలకు వచ్చిన వరదల్లో చిక్కుకొని మృతి చెందిన కొండాయి గ్రామ ప్రజలకు ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందజేసి ఆదుకున్నట్లు స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. వరదల్లో ఎక్కువ ప్రాణ నష్టం జరగకుండా వరద సహాయక చర్యల్లో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం చురుకుగా పాల్గొని డిడిఆర్ఎఫ్ బృందాలను ముందుగానే వరద ప్రాంతాల్లో మోహరించి జిల్లా ఎస్పీ స్వయంగా వరద సహాయక చర్యల్లో పాల్గొనడం అమోఘమని, జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు జిల్లాలోని పరిస్థితిని చక్కబెట్టడం అభినందనీయమని ఆమె తెలిపారు. ముఖ్యంగా ముత్యం దారా జలపాతంలో వద్ద 82 మంది వరదల్లో చిక్కుకుపోగా ఎస్పీ రాత్రంతా పోలీసులతో అక్కడే ఉండి సురక్షితంగా రక్షించడం, కొండాయి ప్రజలను అక్కున చేర్చుకుని వారికి ప్రభుత్వం ద్వారా అందించబడే ఆహారం దగ్గరుండి వారికి అందించడం వారికి ప్రజల పట్ల ప్రేమ, తన విధుల పట్ల గౌరవం కనబడుతుందని అన్నారు. ఎక్కడలేని విధంగా జిల్లా విపత్తు రక్షణ బృందాన్ని ఎస్పీ స్వయంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు జిల్లా ప్రజలను ఒక కన్న తల్లివలే కాపాడుకుంటున్నారని అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బీసీ బందు చెక్కులు, వీఆర్ఏలను ప్రభుత ్వం ఉద్యోగులుగా గుర్తించబడిన ధ్రువపత్రాలను మంతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కవిత, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, ఐటిడిఏ పీఓ అంకిత్, జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, ఎంపీపీలు గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, సూడి శ్రీనివాస్ రెడ్డి, విజయ నాగరాజు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు వలీయాబీ, డీపీఓ వెంకయ్య, డిఆర్డీఓ నాగ పద్మజ, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, డీఈఓ జి. పాణిని, సీఈఓ ప్రసూనా రాణి తదితరులు పాల్గొనా న్నరు.

### పౌర్ణమి జీవితంలో వెన్నెల తీసుకువచ్చిన మంత్రి సత్యవతి

### రూ. 80 వేలతో ఎలక్ట్రిక్ వీల్ చైర్ అందజేత

పుట్టుకతోనే పోలియో వ్యాధితో బాధపడుతూ చిన్ననాడే గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి ఎందిన ఐదేళ్ల పౌర్ణమి చిన్ననాడే తల్లిని కోల్పోయింది. తన తండ్రి తన బాధ్యత మరిచిపోవడంతో పదమూడేళ్ల పౌర్ణమి నానమ్మతో పాటు తన సోదరి జ్యోతి సహాయంతో విరగిన చక్రాల కుర్చీలో స్కూల్‌కు వళుతుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న మంత్రి సత్యవతి రాథోడ్ రూ. 80 వేలతో ఎలక్ట్రికల్ వీల్ చైర్ తో పాటు వికలాంగుల పెన్షన్‌ను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఆ చిన్నారి కుటుంబ సభ్యులు మంత్రి సత్యవతి రాథోడ్‌కు, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





# ఓటు హక్కు నా జన్మ హక్కు

**మహబూబాబాద్, ఆగస్టు16, ప్రభాతవార్త**



ఓటు హక్కు నా జన్మ హక్కు అని 18సంవత్సరాలు నిండిన యువత ఎలుగెత్తి చాటాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. బుధవారం ఐడిఓసిలో జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌తో కలసి సమావేశంలో మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన యువత ఓటుహక్కు నమోదు చేసుకునేలా స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేసేందుకు 17సంవత్సరంలో నుండి 25సంవత్సరాలు కలిగిన యువతతో పట్టణంలోని డిగ్రీ కళాశాల నుండి బస్టాండ్, నర్సంపేట జంక్షన్, ఇల్లందురోడ్, మున్సిపాలిటి నుండి తిరిగి డిగ్రీ కళాశాల వరకు 5కే రన్ చేపడుతామని తెలిపారు. ప్రతి జంక్షన్ వద్ద వైద్యశిభిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని 108వాహనం ర్యాలీలో ఉంటుందన్నారు. 5కే రన్ ర్యాలీలో పోస్టర్లు, ప్లకార్డులతో, నినాదాలతో పట్టణం మారుమోగేలా ఓటుహక్కుపై అవగాహన కొరకు విస్తృత ప్రచారం చేపడుతామన్నారు. ర్యాలీలోపాల్గొనే వారికి టీషర్ట్స్ అందజేయడం జరుగుతుందని యువత అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పీసీఈవో రమాదేవి, డిఎస్పి సత్యనారాయణ, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎర్రయ్య తదితర జిల్లాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై వీడియో కాన్ఫరెన్స్..



**ప్రభాతవార్త, ఆగష్టు 16, జనగామ:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి హైదరాబాద్ కార్యలయం నుంచి బుధవారం అన్ని జిల్లా కలెక్టర్‌లతో ఓటరునమోదుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈమేరకు జిల్లాలోని ఓటర్ల సంఖ్యతోపాటు నూతన ఓటర్ల నమోదు, జిల్లా ఎన్నికల అధికారులు సంబంధిత సిబ్బంది వంటి అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి(కలెక్టర్) సీహెచ్ శివలింగయ్యను అడిగితెలుసుకున్నారు. అలాగే ఎన్నికలకు సిద్దంగా ఉండాలని పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా ఉప ఎన్నికల అధికారి సుహాసిని, స్విఫ్ నోడల్ అధికారి వినోద్‌కుమార్, తదితరులు ఉన్నారు.

# గాంధీజీ చూపిన బాటలో నడవాలి



**ప్రభాతవార్త- హన్మకొండ:** గాంధీజీ చూపిన బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. మంగళవారం నాడు కలెక్టర్ గాంధీ చిత్రాన్ని ప్రదర్శిస్తున్న ఆసియన్ మాల్ స్క్రీన్-01లో విద్యార్థులతో కలిసి గాంధీ చిత్రాన్ని కొద్ది సేపు తిలకించారు. ఈ సంరద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈ నెల 14 నుండి ఈ నెల 24వ తేది వరకు జిల్లాలోని 7 సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మగాంధీ చలన చిత్రాన్ని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తొలి రోజు 2952 మంది విద్యార్థిని విద్యార్థులు గాంధీ చిత్రాన్ని వీక్షించడం జరిగిందని తెలిపారు.

రెండవ రోజు 2724 మంది విద్యార్థులు గాంధీ చిత్రన్నా చూడడం జరిగిందని అన్నారు. ఈ నెల 15, 20 తేదిలు ప్రభుత్వ సెలవులలో మినహాయించి ఈ నెల 24వ తేది వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన ఉంటుందని, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల, ఉపాధ్యాయులు యాజమాన్యాలు తమ విద్యార్థులందరు చిత్రాన్ని వీక్షించాలని అన్ని చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు.

# పాఠశాలల దత్తతకు దాతలు ముందుకు రావాలి

## దాతలు అందించిన 32సైకిళ్లను విద్యార్థునిలకు అందించిన -జిల్లా కలెక్టర్ శశాంక



**కురవి, ఆగస్టు16, ప్రభాతవార్త** ఆర్థికంగా పురోగతి చెందిన వారు విద్యను బలోపెతం చేసేందుకు పాఠశాలలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. బుధవారం మండలంలోని మొద్దులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు ప్రమీల, చంద్రయ్యలు అందించిన 32సైకిళ్లను అర్హులైన విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉన్న ఊరు కన్నతల్లిలాంటిదని ఆయా గ్రామాలలో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నందున దాతృత్వాన్ని చాటుకునేందుకు చక్కని అవకాశం వచ్చిందన్నారు. పాఠశాల కాంపౌండ్‌వాల్‌ను మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం క్రింద వారంలోగా చేపడుతామని అందుకు నిధులు వెచ్చిస్తామన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషిచేయాలన్నారు. నిరుపేద విద్యార్థినులకు నాణ్యమైన విద్య అభ్యసించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం దాత వేమిశెట్టి ప్రమీలచంద్రయ్యలతోపాటు వారికి విద్య నేర్పిన గురువు రామారావులను కలెక్టర్ శాలువాకప్పి సన్మానించారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల నాణ్యమైన విద్యకు ఉపాద్యాయులే ముఖ్య భూమిక పోషించాలన్నారు. పోటీతత్వమే వారిలో ఉత్తేజాన్ని ఇస్తుందని విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆర్డీవో అలివేలు మాట్లాడుతూ.. ఆడపిల్లల విద్య కొనసాగేందుకు సైకిళ్లు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఒకప్పుడు ఆడపిల్లలు చదువుకునేందుకు ఎన్నో ఆటంకాలు ఏర్పడేవని వాటన్నింటిని అధిగమిస్తూ ప్రభుత్వం దాతల ప్రొత్సాహం అందిపుచ్చుకొని సమాజంలో దూసుకొస్తున్నారని వారికి చేయూత ఇవ్వాల్సిన అసవరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రామారావు, ఎంపిడివో సరస్వతి, తహశీల్దారు రఫీ, ఎంపిటిసి కవిత, పాఠశాల ప్రధానోపాద్యాయులు శంకర్, దాతలు ఉప్పల వెంకటేశ్వర్లు, సైన్స్ ఉపాద్యాయులు అప్పారావు, ఉపాద్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదిరోజులుగా భగీరథ నీరు రాక ఇబ్బందులు..

## సమస్య పరిష్కరం దిశగా ఎస్సై కంకల సతీష్..

**ప్రభాతవార్త, ఆగష్టు 16,బచ్చన్నపేట;** పదిరోజులుగా మండలంలోని పలుగ్రామల్లో భగీరథ నీరు రాకపోవడంతో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారం కొరకు బుధవారం ఎస్సై కంకల సతీష్ దగ్గరుండి భగీరథ పనులను చేపించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..పదిరోజుల క్రీతం వీఎస్ఆర్‌నగర్ శివారులో భగీరథ పైపులైన్ పగిలిపోవడంతో మండలంలోని అలీంపూర్, బచ్చన్నపేట, పోచన్నపేట, కాశీనగర్, చిన్నరామ్‌చర్ల, నారాయాణాపూరం, నక్కవానిగుడెంతో పాటు పలు గ్రామాల్లో నీరు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో ఎస్సై తన సిబబ్బందితో పాటు మండల అధికారులతో కలసి కరాబైన పైపులైన్‌లను మరమత్తులు చేపించారు. దీంతో మండల ప్రజలు ఎస్సైని అభినందించారు.

